# ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేసిన కలెక్టర్




9లో.. జిల్లా కలెక్టర్ హనుమంత రావు


నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 23, నవంబర్ 2024

16 పేజీలు

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం





- జిల్లాలో 206 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- అధికారుల నిరంతర తనిఖీ
- 17 తేమ నిబంధనతో ఇబ్బందులు
- ఇప్పటికీ మిల్లులకు తరలిస్తున్న ధాన్యం
- దొడ్డు రకం దాన్యం కొనుగోలు కేంద్రాలకు తరలింపు
- బకాయి పడ్డ హమాలీ చార్జీలు
- వానాకాలం సీజన్ కు హమాలీ చార్జీల పై కొరవడిన స్పష్టత

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లాలో వానాకాలం వరి కోతలు దాదాపు పూర్తికావచ్చాయి. ఒకటి రెండు చోట్ల మినహా ఇస్తే అన్ని ప్రాంతాల్లో వరి కోతలు పూర్తి చేశారు. రైతులు యంత్రాలను విరివిగా ఉపయోగించడంతో తొందరగా ధాన్యం చేతికి వచ్చింది. ఎక్కువ శాతం మంది రైతులు సన్న రకం ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. కేవలం దొడ్డు రకం దాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో అధికారులు నిరంతరము ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. పరిస్థితిని సమీక్షించి కేంద్రాల నిర్వహకులకు తగిన సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 17 తేమ ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసుకోవాలని అధికారులు సూచించడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

2లో..



2లో..

## సురక్షితమైన నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**నియోజకవర్గ అభివృద్ధికి వరాల జల్లులు కురిపించిన మంత్రులు**

యాదగిరిగుట్ట , ప్రభాతవార్త: ప్రజలకు సురక్షితమైన మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఎన్ని వేల కోట్ల రూపాయల నైన మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు .శుక్రవారం ఆమె కొమురవెల్లి మల్లన్న సాగర్ రిజర్వాయర్ నుండి ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల ప్రజలకు...

## యేండ్ల తరబడి తప్పని ఎదురుచూపులు






జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - యాదాద్రి భువనగిరి జిల్లా

- స్వాలంభనకు దూరం అవుతున్న పొదుపు మహిళలు
- చెల్లని చెక్కులు ఇచ్చి చేతులు దులుపుకున్న అధికారులు
- యాదాద్రి జిల్లాలో పేరుకుపోతున్న కోట్లాది రూపాయల బకాయిలు
- తీసుకున్న రుణాలు చెల్లించాలంటూ బ్యాంకర్ల నుంచి తప్పని ఒత్తిళ్లు

భువనగిరి, ప్రభాతవార్త : యేండ్ల తరబడి నుంచి మహిళా సంఘాలకు వడ్డీ రాయితీ నిధులకు అతీగతీ లేకుండా పోయింది. గత ఐదేండ్లుగా యాదాద్రి భువనగిరి జిల్లాలో మహిళా సంఘాలకు పావులా వడ్డీ నిధులను జమ చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. చెల్లని చెక్కులు ఇచ్చి అధికార యంత్రాంగం చేతులు దులుపుకుంటుండడంతో ఆర్థిక స్వాలంభనకు పొదుపు మహిళలు దూరం అవుతున్నారు.

2లో...

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

మొదటి పేజీ తరువాయి

అంత శాతం తేమ ఉండకపోవడంతో తప్పని పరిస్థితుల్లో మిల్లులకు, మధ్య దళారీలకు అమ్ముతున్నారు. నష్టం వస్తున్నప్పటికీ రైతులు మాత్రం వెనకడుగు వేయడం లేదు. సూర్యాపేట జిల్లాలో 206 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సన్న రకం, దొడ్డు రకం దాన్యము కొనుగోలుకు దాన్యం కొనుగోలుకు వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎక్కువ శాతం దొడ్డు రకం దాన్యం ఉండడంతో రైతులు కొనుగోలు కేంద్రాలకు తరలిస్తున్నారు. ప్రభుత్వము 33 రకాల సాగుచేసిన విత్తనాలకు ప్రయోజనం కలిగేలా చూస్తామని హామీ ఇచ్చినప్పటికీ అమలుకు నోచుకోవడము లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. సూర్యాపేట జిల్లాలో ఈ వానాకాలంలో 4.72 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. 10.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. అందుకు అనుగుణంగానే 206 ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. దొడ్డు రకము ధాన్యం రెండు లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశారు. అదేవిధంగా సన్న రకము 1,75,200 మెట్రిక్ టన్నులు కేంద్రాలకు వస్తుందని అంచనా వేశారు. ఈనెల 20 వరకు జిల్లాలో 45,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు. కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యాన్ని పరిశీలిస్తే ఎక్కువ శాతం బోరుబావుల కింద సాగుచేసిన పంట మాత్రమే ఉన్నట్లు తెలుస్తుంది. అది కూడా దొడ్డు రకం దాన్యం మాత్రమే కేంద్రాలకు తరలించారు. సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాల నుండి కొనుగోలు కేంద్రాలకు ఎక్కువ శాతం దొడ్డు రకం ధాన్యం వచ్చింది. అధికారులు అంచనా వేసిన విధంగా కేంద్రాలకు దాన్యము వచ్చినట్లు కనిపించడం లేదు. ఈసారి మిల్లులకు ధాన్యం కేటాయింపులు చేయడంలో జాప్యం జరిగింది. గతంలో సీఎంఆర్ బకాయి ఉండడంతో డిఫాల్ట్ మిల్లులను పక్కకు పెట్టారు. సీఎంఆర్ బకాయిలు చెల్లించిన మిల్లులకు మాత్రమే ధాన్యాన్ని కేటాయించారు. ఈ కేటాయింపులు కూడా కొంత ఆలస్యమైంది. ఇప్పుడిప్పుడే మిల్లులు యజమానులు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా క్వింటా సన్న రకం ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ రైతుల నుండి అంతగా స్పందన లేదు. కేంద్రాలకు పెద్ద మొత్తంలో సన్నధాన్యం తరలించిన దాఖలాలు తక్కువగా ఉన్నాయి. ఎక్కువ శాతం మిల్లులకు సన్న రకం దాన్యం తరలిస్తున్నారు. కొనుగోళ్ళను వేగవంతం చేశారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మండల స్థాయిలో రెవెన్యూ, వ్యవసాయ శాఖ ల అధికారులు నిరంతరము ధాన్యము కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేస్తున్నారు. తగిన సూచనలు సలహాలు ఇస్తూ నాణ్యత ప్రమాణాలు కలిగిన ధాన్యాన్ని కొనుగోలు చేసుకోవాలని సూచిస్తున్నారు. పండించిన ధాన్యానికి 17 శాతం తేమ నిబంధన అడ్డుగోడగా మారింది. దీంతో రైతులు ప్రత్యామ్నాయ మార్గాలను చూసుకుంటున్నారు. సూర్యాపేట, తిరుమలగిరి మార్కెట్లకు ధాన్యం నిత్యం వస్తూనే ఉంది. మరో పది రోజుల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆ తర్వాత యాసంగి వరి సాగుపై రైతులు దృష్టి సారించనున్నారు. ఇది ఇలా ఉండగా ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ విక్రయించేందుకు వచ్చిన రైతులు హమాలీ చార్జీలు ఎంత చెల్లించాలని విషయంపై నేటికీ స్పష్టత రాలేదు. పలుచోట్ల హమాలీలు రైతులు తెచ్చిన ధాన్యము తూకం వేసి సంచుల్లో నింపి లోడు చేసేందుకు క్వింటాలుకు 45 రూపాయలు తీసుకుంటున్నారు. గతంలో 35 రూపాయల నుంచి 40 రూపాయలు వసూలు చేసేవారు. ఈ వానాకాలంలో 45 రూపాయల వరకు ఇస్తేనే పనిచేస్తామని హమాలీలు అనడంతో రైతులకు పాలు పోవడం లేదు. గతంలో రైతు హమాలీ చార్జీలు చెల్లిస్తే ఆ తర్వాత రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ప్రభుత్వము పేర్కొంది. నేటికీ ఒక్క రైతు ఖాతాలో కూడా హమాలీ చార్జీల పైకము జమ అయినట్లు ఆధారాలు లేవు. గత ప్రభుత్వము హమాలి చార్జీలు ఇవ్వకపోగా కాంగ్రెస్ ప్రభుత్వము ఇస్తుందా అనే విషయం ప్రశ్నార్థకంగా మిగిలింది. గత ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలంలో 10 విడతల్లో ధాన్యం కొనుగోలు చేశారు. రైతులకు మాత్రం హమాలి చార్జీలు చెల్లించలేదు. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు ఉన్న ధరల ప్రకారం హమాలీ చార్జీల రూపంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రెండు సీజన్లకు సంబంధించి రూ.12.40 కోట్ల వరకు భారం పడనుంది. గత ఐదేళ్ల కాలంలో పది విడతల్లో రైతులకు 50 కోట్ల వరకు బకాయిలు రావాల్సి ఉంది. హమాలి చార్జీల చెల్లింపు విషయంలో ప్రభుత్వం నుండి నేటికీ ఎలాంటి మార్గదర్శకాలు జారీ కాలేదని అధికారులు అంటున్నారు. 2019 20 నుండి నేటి వరకు హమాలి చార్జీల బకాయిలను పరిశీలిస్తే కోట్ల రూపాయల్లో ఉంది. హమాలీల చార్జీల భారం కూడా అన్నదాతపై పడుతుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. ఒకవైపు తేమ శాతము అడ్డుగా మారడం, మరోవైపు సన్న రకం ధాన్యం కేంద్రాల్లో అంచనాల ప్రకారం కొనుగోలు జరగకపోవడం, హమాలీల చార్జీల భారం సైతం రైతులపై పడడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు మాత్రం ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేశారు.

## యేండ్ల తరబడి తప్పని ఎదురుచూపులు

మొదటి పేజీ తరువాయి

మహిళలకు ఆర్థిక పరిపుష్టి కల్పించి బలోపేతం చేసేందుకు పాలకులు బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీకు శ్రీకారం చుట్టింది. ఆశయం ఎంతో మంచిదైనప్పటికి ఆశించిన స్థాయిలో ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా తీసుకున్న రుణాలు వాయిదాల మీరకుండా బ్యాంకులో రుణాలు చెల్లించిన మహిళా సంఘాల ఖాతాలో జమ కావాల్సిన వడ్డీ రాయితీ గత నాలుగేండ్లుగా అటకెక్కించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 2020 -21 ఆర్థిక సంవత్సరంలో 12,602 సంఘాలకు రూ.39,25,35,828లు, 2021 -22 ఆర్థిక సంవత్సరంలో 13,116 సంఘాలకు గాను రూ.41,89,35,603లు, 2022 -23 ఆర్థిక సంవత్సరంలో 13,138 సంఘాలకు గాను రూ.28,81,03,997, 2023 -24 ఆర్థిక సంవత్సరంలో 8555 సంఘాలకు గాను 10,50,83,881లు, 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 11,074 సంఘాలకు గాను రూ.7,02,80,651లు మహిళా సంఘాల ఖాతాలో జమ చేయాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారుగా పావులా వడ్డీ రాయితీ కింద ప్రభుత్వం నుంచి రూ.127,49,39,960లు సమభావన సంఘాల సభ్యుల ఖాతాలో జమ చేయాల్సి ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఇదిఇలా ఉండగా అప్పటి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతులమీదుగా గుండాల మండల కేంద్రంలో జూన్ 15,2023న దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక మహిళా సంఘాలకు చెల్లించాల్సిన వడ్డీ రాయితీ నిధుల కింద రూ.1,33,89,000 విలువ చేసే డమ్మీ చెక్కును అప్పటి అధికారులు మంత్రి చేతులమీదుగా హంగు ఆర్భాటాల నడుమ అందజేశారు. సాక్షాత్తు సంబంధిత శాఖ మంత్రి చేతులమీదుగా పంపిణీ చేసిన చెక్కు ఏడాది గడిచిపోతున్నా మహిళా సంఘాల ఖాతాలో వడ్డీ రాయితీ నిధులు జమకు నోచుకోకుండా పోవడంతో మహిళా సంఘాల సభ్యులు అధికారుల పనితీరుపై దుమ్మెత్తి పోస్తున్నారు. నిధులు లేకుండా తమకు ఈ డమ్మీ చెక్కు ఎందుకు ఇచ్చారని స్థానిక మహిళా సభ్యులు సంబంధిత అధికారులను నిలదీస్తే సరైన సమాధానం చెప్పలేక నీళ్లు నములుతున్నారే తప్ప నిధులు జమ చేయడానికి కనికరం చూపడం లేదని పలువురు మహిళా సంఘాల సభ్యులు ప్రభాతవార్తతో వాపోతున్నారు. ఇదిలా ఉండగా ... ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గత నాలుగేండ్ల నుంచి నిలిచిపోయిన మహిళా సంఘాల వడ్డీ రాయితీ నిధులను జమ చేసే ప్రక్రియకు ఫుల్‌స్టాప్ పెట్టినట్లే కొట్టొచినట్లు కనిపిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం డిశంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి 2024 నెలలకు సంబంధించిన 13,477 సంఘాలకు గాను రూ. 10,60,06,763లను మహిళా సంఘాల ఖాతాలో జమ చేసినట్లు తెలుస్తుంది. ఇదిలా ఉండగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వాలు మహిళా సంఘాల అభ్యున్నతి కోసం శ్రీకారం చుట్టినా పావులా వడ్డీ రాయితీ నిధులు యేండ్ల తరబడి నుంచి అతీగతీ లేకుండా పోవడంతో మహిళా సంఘాల సభ్యులు వడ్డీ రాయితీ నిధుల జమ కోసం కండ్లు కాయలు కాసేలా నిరీక్షణలు చేయక తప్పడం లేదు. అదే నల్గొండ జిల్లాలో సైతం 192 కోట్లు విలువ చేసే వడ్డీ రాయితీ నిధులు బకాయిలు పేరుకుపోయాయి. ప్రభుత్వాలు మారినా మహిళ సంఘాల తలరాతలు మాత్రం మారడం లేదని గ్రామీణ ప్రాంతాల్లోని నిలువ నీడ లేని నిరుపేద మహిళా సంఘాల సభ్యులు ఆందోళన చెందుతున్నారు. బ్యాంకుల నుంచి మహిళా సంఘాలు తీసుకున్న బ్యాంకు లింకేజీ రుణాలను బ్యాంకు నిబంధనల మేరకు దొరికిన చోటెల్ల అప్పుసప్పు చేసి వడ్డీతో సహా అసలును గత 50 నెలలుగా చెల్లించుకుంటూ వస్తున్న ప్రభుత్వం నుంచి రావాల్సిన వడ్డీ రాయితీ నిధులు అడ్రస్సు లేకుండా పోయాయి. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళా సంఘాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని పేరుకుపోయిన వడ్డీ రాయితీ నిధులను సకాలంలో విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద మహిళా సంఘాల అభ్యున్నతికి ఏ మేరకు ఆపన్నహస్తం అందిస్తారో వేచి చూడాల్సిందే.

## సురక్షితమైన నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సురక్షితమైన మంచినీరు అందించడానికి 210 కోట్ల రూపాయల వ్యయంతో 16 కిలోమీటర్ల వరకు పైపు లైన్ నిర్మాణం పనులకు యాదగిరిగుట్ట మండల కేంద్రంలో రాష్ట్ర ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో కలసి పైలాన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పంచాయతీరాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి అనసూయ మాట్లడుతూ ఈ పథకం ద్వారా 526 గ్రామాలకు తాగునీరుఅందించడం జరుగుతుందన్నారు. 25 వేల కోట్లతో ప్రతి మారుమూల గ్రామాలకు డబుల్ రోడ్లు, లింక్ రోడ్లు, సిమెంట్ రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 22 లక్షల మందికి రైతులకు 18 కోట్ల రూపాయలు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ప్రతి మహిళ ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం ద్వారా మూడు, నాలుగు వేల రూపాయలు ఆదా చేసుకుంటున్నారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తరువాత యువతకు 50 వేల ఉద్యోగాలు ఇచ్చామని, ఇంకా ఉద్యోగాలకు నోటిఫికేషన్ వేయడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రంలో 26వ తేదీన గ్రామ పంచాయతీ ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు . గ్రామ పంచాయతీ వారోత్సవాలకు రూ.2 వేల కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు త్రాగునీరు అందడం లేదని ,మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నందున ఈ మంచినీటి కోసం కార్యక్రమా లు చేపట్టడం జరిగిందన్నారు. గాలి తర్వాత





మనిషికి కావాల్సింది మంచినీరేనన్నారు.రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ భక్తుల సౌకర్యార్థం 210 కోట్ల రూపాయలతో మంచినీరు అందించడం జరుగుతుందన్నారు.16 కిలోమీటర్ల దూరం వరకు పైప్ లైన్ ను ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు.18 కోట్ల వ్యయంతో వడ పర్తి నుండి చీకటి మామిడి వరకు రోడ్ల పనులు జరుగుతున్నాయన్నారు. కొలనుపాక బ్రిడ్జి ,రోడ్డు, యాదాపూర్ తండా నుండి జలాల్ పూర్ రోడ్డు లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మూసి శుద్ధికరణ చేసి గోదావరి నీళ్లను తీసుకొని బస్వాపూర్, గంధమల్ల 1.5 టీఎంసీల నీళ్ల నింపి, లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందిస్తామని తెలిపారు. గోదావరి జలాలతో 90 చెరువులను నింపడం జరిగిందని అన్నారు. భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 11 నెలల కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వ విప్,ఆలేరు శాసనసభ్యులు మాట్లడుతూ ఆలేరు , భువనగిరి సెగ్మెంట్ లో మంచినీటి సమస్య ఉండదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి మూసీ పాద యాత్ర చేసి మూసీ ప్రక్షాళనకు శ్రీకారంచుట్టారన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గ సహకారంతో డిప్యూటీ సీఎం ను కలవడం జరిగిందని, మంత్రి సీతక్క బస్సాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు త్వరలోనే నష్టపరిహారం చెల్లించడం జరుగుతుంది తెలిపారు.. సైదాపురం గ్రామస్తులకు నష్టపరిహారం కింద 30 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆలేరు నియోజవర్గంలో కొన్ని మారుమూల గ్రామాలకు బస్సు సౌకర్యం లేదని, గ్రామాలకు రోడ్లు వేసి అభివృద్ధి చేయాలని మంత్రిని కోరారు. రానున్న మూడు నెలల్లో ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగు నీరు అందిస్తామన్నారు.భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గములో నీరు విషతుల్యం అయినందున స్వచ్ఛమైన మంచినీరు అందించడం జరుగుతుందన్నారు. ఈ పథకం ద్వారా మంచినీరు రావడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. మంచినీరు ఫిల్టర్లు లేకుండా నీరు తాగడం జరుగుతుందని తెలిపారు. మూసి పునర్జీవనం వలన స్వచ్ఛమైన మంచినీరు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ సుధా హేమేంధర్ గౌడ్ ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య,ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.







# ఆపదలో ఉన్న పేదలకు అండగా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:*

నాగార్జునసాగర్ నియోజకవర్గ సామాన్య, బడుగు బలహీనవర్గాల ప్రజలకు అన్నివేళలా ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అండగా ఉంటున్నారు. హాలియా మున్సిపాలిటీ ఆరో వార్డుకు చెందిన శీలం వెంకటయ్య గత 20 సంవత్సరాలుగా గణేష్ భవన్ హోటల్లో పని చేస్తూ జీవితం కొన సాగిస్తూన్నాడు. ఇటీవల అనారోగ్య కారణంగా నిమ్స్ హాస్పటల్లో చేరడంతో విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ గౌనిసుధారాణి రాజా రమేష్ యాదవ్ అట్టి విషయాన్ని ఎమ్మెల్యే కు తెలియజేసి వారి కుటుంబ పరిస్థితుల గురించి వివరించగా వారికి తక్షణ సాయం కింద 3 లక్షల రూపాయల పైచిలుకు ఎల్ఓసి ని అందజేసి వారి కుటుంబానికి కుందూరు జైవీర్ రెడ్డి అండగా ఉన్నారు. అంతే కాకుండా ప్రైవేట్ హాస్పిటల్ నందు చూయించుకున్నటువంటి బిల్లులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా 60 వేల రూపాయల చెక్కను శుక్రవారం శీలం వెంకటయ్య పనిచేసినటువంటి గణేష్ భవన్ దగ్గరకు వారి కుటుంబ సభ్యులను పిలిపించి అక్కడే చెక్కును అందజేసి అన్నివేళలా కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజవర్గ బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ఏ ఆపదొచ్చిన ఆదుకుంటానని ఈ సందర్భంగా జై వీర్ రెడ్డి తెలిపారు. ఈ



కార్యక్రమంలో నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్, హాలియ మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, సాగర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ రామకృష్ణా, కాంగ్రెస్ నాయకులు పొదిల కృష్ణ , మురళి కృష్ణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవల్లి రంజిత్, సురభి హరిబాబు, కరెడ్ల నరసింహ, మహేష్ , శ్రీకాంత్, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా డిఐఈఓ ను సస్పెండ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:*




హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న నల్గొండ జిల్లా డిఐఈఓను సస్పెండ్ చేయాలని, తక్షణమే రెగ్యులర్ మ్యాథమెటిక్స్ లెక్చరర్ ను నియమించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాగార్జున్ సాగర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు పుస్తకాలు పట్టుకొని చదువుతూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 120 మంది ఎంపీసీ పేద మధ్యతరగతి విద్యార్థులు వివిధ గ్రామాల నుండి వచ్చి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ పొందుతే నల్గొండ జిల్లా డిఐఈఓ ఈ కళాశాలలో కావాల్సిన గెస్ట్ ఫ్యాకల్టీ మ్యాథమెటిక్స్ పోస్టు ఇంటర్ బోర్డు కార్యాలయం కు ఖాళీ చూపించకుండా కళాశాల ప్రిన్సిపల్ పదే పదే గుర్తు చేసిన పట్టించుకోకుండా విద్యార్థులు చదువు నష్టపోవడానికి కారణమయ్యారన్నారు. హలియా కళాశాల విద్యార్థుల పరిస్థితి దేవుడు వరమిచ్చిన పూజారి కరుణించలే అన్నట్టు ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నల్గొండ జిల్లా కలెక్టర్ పేద మధ్యతరగతి విద్యార్థుల చదువుల దృష్ట స్పందించి విద్యార్థులకు కావాల్సిన లెక్చరర్లు ను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్, వర్షిత్, నాగరాజ్, కార్తీక్, సిద్దు, యశ్వంత్, చందు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే డేట ఎంట్రీ ను పరిశీలిస్తున్న తహసిల్దార్. కృష్ణ య్య

*నిడమానూరునవంబర్ 22ప్రభాత వార్త*



నిడమూరు మండలంలోని 29 గ్రామపంచాయతీలో 92 మంది ఎన్యుమారేటర్లు 98 బ్లాకులలో గురువారం నాటికి 97 5 శాతం సమగ్ర సర్వే డేటా ఎంట్రీ ని పూర్తి చేసినట్లు పత్రికా విలేకరుల సమావేశంలో తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సూపర్వైజర్ రాజిరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శేషి, సందీప్, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు తదితరులుపాల్గొన్నారు.

# రైతులకు ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలి

**హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:**



యాసంగి పంటకు రైతులకు ఎరువులను వరి విత్తనాలను అందుబాటులో ఉంచాలని జిల్లా వ్యవసాయ అధికారి పాల్వాయి శ్రవణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం అనుముల మండలం కొత్తపల్లి రైతు వేదిక లో హాలియా డివిజన్ స్థాయి ఎరువుల డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డీఏపీకి ప్రత్యామ్నా యంగా ఎస్ ఎస్ పి, సూటి ఎరువుల వినియోగం, నానో డిఏపి ని ప్రోత్సహించేలా చూడాలన్నారు. బాస్వరం నిల్వలను స్థిరపరిచే పి ఎస్ బి వినియోగాన్ని ప్రోత్సహించాలని కోరారు. కార్య క్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు రవీందర్, హాలియా, త్రిపురారం, పెద్దవూర, సాగర్ ,గుర్రంపోడు మండలాల వ్యవసాధికారులు, ఎరువుల డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు టైం పాఠశాల విద్యార్థులు ఎంపి క

*హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 22:*




ఈ నెల 23,24,25,తేదీలలో మహబూబాబాద్ జిల్లాలో జరగ బోయే ఎస్ జి ఎఫ్ యు 17 నెట్ బాల్ ఉమ్మడి నల్లగొండ జిల్లా జట్టుకు హాలియా మున్సి పాలిటీలోని టైం పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థులు అశ్వర్య, దత్తులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో జరగబోయే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని విద్యార్థుల ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, పి.ఈ.టీలు, ఉపాధ్యాయులు విద్యార్థులును అభినందించారు.

# పాదయాత్రకు నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలి

**ప్రభాతవార్త నాగార్జునసాగర్ నవంబర్ 22** పాదయాత్రకు నల్లగొండ జిల్లా నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కాయితి జానకి రెడ్డి పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలను భాగంగా ఉద్యమకారులకు 250 గజాలుఇంటి స్థలంతో పాటు 25 వేల రూపాయల పెన్షన్ బస్సు పాసు ఇల్లు కట్టుకొనుటకు ఐదు లక్షల రూపాయలు హెల్త్ కార్డు అన్ని కూడా వెంటనే అమలుపరచాలని స్థానిక విలేకరుల సమావేశంలోతెలిపారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు హీరే కార్ రమేష్ జి కంచర్ల సుధీర్ కుమార్ గుజ్జుల కొండలు సిరికొండ మధు పందిళ్ళ సత్యనారాయణ పాక శివ నాగులు సభావర్ చంద్రమోళి నాయక్ తదితరులు పాల్గొన్నారు






# అక్రమంగా రవాణా చేస్తున్న పశువులు పట్టివేత

*కోదాడ నవంబర్ 22 ప్రభాతవార్త:*



ఆంధ్ర ప్రాంతం నుండి అక్రమంగా హైదరాబాదుకు పశువులను తరలిస్తుండగా నిందితులను అరెస్టు చేసి వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని జాతీయ రహదారిపై వాహన తనిఖీ నిర్వ హిస్తుండగా టాటా దోస్తు వాహనంలో ఎలాంటి బిల్లులు లేకుండా తరలిస్తున్న 15 పశువులను గమనించి వాహనాన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఆంధ్రాలోని పాయకరావుపేట సంత నుండి ఈ పశువులను తరలిస్తున్న కార్తీక్ రమణ లను అదుపులోకి తీసుకొని వాహనంలోని పశువులను కట్టంగూర్ లోని గోశాలకు పంపినట్లు ఆయన తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

*చింతపల్లి,22నవంబర్,ప్రభాతవార్త:*



హైద్రాబాద్ ,నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై మండల పరిధిలోని గోడుకొండ్ల (మాల్)వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం మర్రిగూడ మండలం తిరుగండ్లపల్లి గ్రామానికి చెందిన ఉడుతల అంజయ్య(68) హైద్రాబాద్ వైపునుండి చింతపల్లి వైపుకు మోటార్ సైకిల్ వాహనంపై వస్తుండగా, హైద్రాబాద్ వైపునుండి వస్తున్న కారు మోటార్సైకిల్ను వెనుకనుండి ఢీ కొనడంతో అంజయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు రాజేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# పోస్టర్లు ఆవిష్కరణ

*నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త.*



ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభకి హమాలీ కార్మికులంతా హాజరుకావాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ హమాలీ కార్మికులకు పిలుపు నిచ్చారు. శుక్రవారంనడిగూడెం మండల కేంద్రంలో ఈనెల 29న సూర్యాపేటలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభకు రావాలని ప్రచారంలో భాగంగా హమాలీ కార్మికులతో బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి హమాలీ కార్మికునికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలిని, 55 సంవత్సరాల నిండిన ప్రతి కార్మికునికి పదివేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని, రేషన్ కార్డు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల ఎంకన్న మండల కమిటీ సభ్యులు ఎస్కే లతీఫ్ బాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి, కాసాని ఎల్లయ్య, ఏలూరి పాండు, దున్న సురేష్,గురవయ్య, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మమ్మకు నివాళులు అర్పించిన చిరుమర్తి

*నార్కట్పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*

మండలంలోని యడవెల్లి గ్రామానికి చెందిన పాశం లక్ష్మమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందారు.ఆమె మృతి పట్ల సంతాపం తెలుపుతూ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

# ములకలపల్లి రాములమ్మ మరణం తీరని లోటు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**మునగాల నవంబర్ 22 ప్రభాతవార్త** సిపిఎం సీనియర్ నాయకురాలు ములకలపల్లి రాములమ్మ మరణం తీరని లోటు అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు.శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు మాతృమూర్తి ములకలపల్లి రాములమ్మ(95) అనారోగ్యంతో బాధపడుతూకొక్కిరేణిగ్రామంలోమృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలకు నిలయమైన కొక్కిరేణి గ్రామంలో నిరుపేద దళిత కుటుంబంలో పుట్టిన రాములమ్మ తన కొడుకు ములకలపల్లి రాములు ఎన్నో కష్టాలు పడి విద్యాభ్యాసం నేర్పి ఈ ప్రాంతంలోసింగిల్ విండో డైరెక్టర్ గా,జడ్పీటిసిగా, ఎంపిపీగా,సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీసభ్యులుగా,జిల్లా కార్యదర్శిగా ములకలపల్లి రాములు ను తయారుచేశారని అన్నారు.తన కొడుకును కమ్యూనిస్టు ఉద్యమానికిఅంకితం చేసినగొప్పనాయకురాలు ములకలపల్లి రాములమ్మ అన్నారు.ఆమెశ సాధన కోసంకృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోసిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి,



సిపిఎం జిల్లా కార్యదర్శిమల్లు నాగార్జున రెడ్డి,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టి పెళ్లి సైదులు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులుములకలపల్లి రాములు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,బుర్ర శ్రీనివాస్, కందాల శంకర్ రెడ్డి, కందగట్ల అనంత ప్రకాష్, వట్టెపు సైదులు, మిట్ట గడువుల ముత్యాలు,ధనియాకుల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ముమ్మరంగా సర్వే

*నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త.*



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలో ఇంటింటి సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది. ఉదయం పూట విధులను విధులను నిర్వర్తించుకొని మధ్యాహ్నం సర్వేకు వెళ్తున్నారు. పలువురు వ్యవసాయ పనులకు వెళుతుండడంతో ఎన్యూమేరేటర్లు రెండు మూడు సార్లు ఇళ్లకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఏ ఒక్క ఇంటిని కూడా వదలకుండా సర్వే చేస్తున్నారు. మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, తాసిల్దార్ సరిత, ఎంపీడీవో సయ్యద్ ఇమామ్ మండల స్థాయి అధికారులు ఎప్పటికీ అప్పుడు సర్వేను పర్యవేక్షిస్తున్నారు. సూచనలు సలహాలు అందజేస్తున్నారు. ఈనెల 8న ప్రారంభమైన సర్వేలో ఇప్పటివరకు మండలంలో 90 సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వము నిర్దేశించిన గడువులోగా సర్వేను పూర్తి చేయనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. గురువారం నుండి సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తున్నారు. ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి సమగ్ర సమాచారాన్ని ఆన్లైన్లో నమోదు చేసే ప్రక్రియ రెండు రోజులుగా కొనసాగుతుంది. అధికారులు ఒకవైపు సర్వే చేయించడం మరోవైపు ఆన్లైన్లో నమోదు చేయించే పనుల్లో నిమగ్నమయ్యారు. తప్పులు దొరలకుండా ఆన్లైన్ కార్యక్రమం కొనసాగుతుంది.

# పాఠశాలలను తనిఖీ చేసిన అధికారులు

*నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త.*



మండల కేంద్రమైన నడిగూడెం సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు. విద్యార్థుల, ఉపాధ్యాయుల సంఖ్య అడిగి తెలుసుకున్నారు. మెనూ అమలుపై ప్రిన్సిపల్, విద్యార్థులను మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్ అడిగారు. తనిఖీ అనంతరం సంతృప్తిని వ్యక్తం చేశారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. బాలికల ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం అమలును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాలకు సక్రమంగా వచ్చేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ ఇమామ్, తాసిల్దార్ సరిత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ గోపాలకృష్ణ, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కరుణ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా మహానగర సంకీర్తన

**కోదాడ నవంబర్ 22 ప్రభాతవార్త:** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మ దినోత్సవాన్ని పురస్క రించుకొని శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారితో పాటు పట్టణ వీధుల్లో శ్రీ సత్య సాయి సేవ సమితి



ఆధ్వర్యంలో మహానగర సంకీర్తన కార్యక్రమాన్ని కనుల పండువగ నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కోలాటాలు, భజనలు సాంస్కృతిక కార్య క్రమాలతో సత్య సాయి భక్తి గీతాలను ఆలపిస్తూ సాంప్రదాయ నృత్యాలను ప్రదర్శిస్తూ భక్తులు మహానగర సంకీర్తనను అత్యంత వైభవంగా చేపట్టారు. శనివారం తెల్లవారుజాము నుండే స్వామివారి జన్మదినోత్స వం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# జన విజ్ఞాన వేదిక సేవలు అభినందనీయం -వంగవీటి

*కోదాడ టౌన్, నవంబర్ 21,ప్రభాతవార్త :*

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు అభినందనీయమని సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు పేర్కొన్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన చెకుముకి పోటీలలో పాల్గొన్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అనేక రకాలైన మూఢ నమ్మకాలను వివరించడంలో జన విజ్ఞాన వేదిక విశేషమైన కృషి చేసిందన్నారు.ప్రధానంగా సైన్స్ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించడంతోపాటు చైతన్యవంతం చేయడంలో జన విజ్ఞాన వేదిక విశేషమైన కృషి చేస్తుందన్నారు. శాస్త్రీయ సైన్స్ విజ్ఞాన ప్రగతి ద్వారా సాధ్యమని అభిప్రాయం వ్యక్తం చేశారు. విద్యార్థులకు శాస్త్రీయ అంశాలపై ఇలాంటి పోటీలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ షరీఫ్, జలవిజ్ఞాన వేదిక జిల్లా గౌరవ అధ్యక్షులు స్వామి, ఉపాధ్యక్షులు బడుగుల సైదులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ పోటీలలో 23 ఉన్నత పాఠశాలలో చెందిన 100 మంది విద్యార్థులు పాల్గొనట్లు నిర్వాహకులు తెలిపారు.

# పోటీ పరీక్షల్లో ప్రతిభను చాటాలి

**నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త.**జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం మండలం కేంద్రం లోని జిల్లా పరిషత్ బాయ్స్ హై స్కూల్ లో నిర్వహించిన మండల స్థాయి చెకు ముఖి టాలెంట్ టెస్ట్ లో



అత్యంత ప్రతిభకనబరిచి జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక అయిన శ్రీ స్వామి పబ్లిక్ స్కూల్ విద్యార్థులను ఆ పాఠశాల, కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మహేష్,సులోచన లు శుక్రవారం అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ... పోటీ పరీక్షలు సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడం తో పాటు విద్యార్థుల విజ్ఞాన సముపార్జన వారధి గా ఉండే చెకుముఖి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగం పడుతాయని, పోటీ ఏదైనా గెలుపు, ఓటములు కాదు ప్రాతినిధ్యం వహించడం ముఖ్యమని ఆలా చేసినప్పుడు విద్యార్థులలో పోటీతత్వం పెరిగి ఎన్నో అనుకోని విజయాలను సాధిస్తారని అన్నారు.ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు,లక్ష్మి, రమ్య,వైదేహి,మల్లిక, కరుణ,రజియా,నాగమణి, వీరకుమారి, దీన, జ్యోతి పాల్గొన్నారు.

## కోదాడ



వార్త

# డ్రగ్స్ సైబర్ నేరాలపై అవగాహన

*చిలుకూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :*



ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలోని మహాత్మ జ్యోతీరావుపూలే గురుకుల పాఠశాలలో శుక్రవారం షీ టీమ్స్ సైబర్ నేరాలపై మరియు గంజాయి డ్రగ్స్ మత్తు మందులపై పోలీస్ కళాబృందంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాంబాబు మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలో స్కూల్లో కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు,యువతి,యువకులు ఇంటర్నెట్ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత చెడు వ్యసనాల బారిన పడవద్దని సూచించారు.మత్తు మందులకు సంబంధించిన సమాచారం తెలిస్తే పోలీస్ వారికి తప్పకుండా సమాచారం తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ వెంకటేశ్వర్లు, ప్రిన్స్ పాల్ లక్ష్మమ్మ, హెడ్కానిస్టేబుల్ సురేష్ కళాబృందం పాల్గొన్నారు.

# ఎన్టిఆర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగులు

*చిలుకూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :*

మండలంలోని రామాపురం గ్రామంలో సెంటర్లో ఉన్న ఎన్టిఆర్ విగ్రహన్ని గురువారం రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. తెలుగు జ్యాతి కీర్తిని తెలుగు వారి గొప్పతనాన్ని దేశం నలుమూలల వ్యాప్తి చేసి, తెలుగు వారికి ప్రత్యేక గుర్తింపు తీసుకోచ్చిన మహనీయుడైన నందమూరి తారక రామారావు విగ్రహన్ని ధ్వంసం చేయడం హైమమైన చర్య అని టిడిపి తీవ్రంగా ఖండించింది. విగ్రహన్ని ధ్వంసం చేసిన దుండగులను పట్టుకొని కఠినంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# కేంద్ర రాష్ట్రప్రభుత్వ విధానాలపై రానున్నది పోరాటాల కాలం

*మునగాల నవంబర్ 22 ప్రభాతవార్త*

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు రానున్నదని పోరాటాల కాలం అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి .రంగారెడ్డి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో నిర్వహించిన సిపిఎం మండల మహాసభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చిన రేవంత్ ప్రభుత్వం హామీలను సైతం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ఆ చట్టాన్ని అతిక్రమించి వయనిస్తుందని వారన్నారు, ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి ఉన్నదని అన్నారు. రానున్న కాలంలో ప్రభుత్వ హామీల అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం పార్టీ శ్రేణులు క్షేత్రస్థాయిలో ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని వారు పిలుపు నిచ్చారు, అనంతరం నిర్వహించిన ఎన్నికలో సిపిఎం మండల కార్యదర్శి గా బుర్రి. శ్రీరాములు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, సిపిఎం మండల నాయకులు దేవరం వెంకటరెడ్డి, బుర్రి శ్రీరాములు, చందా చంద్రయ్య, జోలకంటి విజయలక్ష్మి, ఎస్కే సైదా, స్టాలిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వసంత చికెన్ మార్కెట్ ప్రారంభించిన ఎమ్మెల్యే బాలు నాయక్

*కొండమల్లేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని వసంత చికెన్ మార్కెట్ ను ఎమ్మెల్యే బాలు నాయక్ నూతన ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉన్నత చదువులు చదివి ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదిగి మరికొందరికి ఉపాధి అవకాశం కల్పించాలని సూచించారు.వసంత చికెన్ మార్కెట్ లో అన్ని రకాల వివాహాది శుభకార్యాలకు, ప్రజలకు మంచి రుచికరమైన, పరిశుభ్రమైన చికెన్ అందించాలని సరళమైన ధరలకే విక్రయించాలని తెలిపారు.అనంతరం వసంత చికెన్ మార్కెట్ ప్రోప్రైటర్ ఎర్ర అశోక్ ముఖ్య అతిథులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, దూదిపాల శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సలహాదారు పసునూరి యుగేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ కైసర్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, బొడ్డుపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టియస్ యుటియఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

*కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త*





కట్టంగూరు మండల టీఎస్ యుటిఎఫ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా పెండింగ్ లోవున్న ఉపాధ్యాయుల బిల్లులను, పెన్షనర్లకు సంబంధించిన బెనిఫిట్స్ ను తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎన్నికల అధికారులుగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ మిట్టపల్లి మురళయ్య, సీనియర్ నాయకులు నర్రా సరళ పాల్గొని ప్రసంగించారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పుట్ట రాములు, ప్రధాన కార్యదర్శిగా దేశపాక కృష్ణ, ఉపాధ్యక్షులుగా యు.వి. కనకదుర్గ, పోషం సైదులు,కోశాధికారిగా కొండ్ర నాగలక్ష్మి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల మహిళా కమిటీ కన్వీనర్‌గా సౌజన్య, యఫ్.డబ్ల్యూ.యఫ్. కన్వీనర్ గా కక్కిరేణి శ్రీనివాసులుని , మండల కార్యదర్శులుగా జె.మీనయ్య, పి మాణిక్యం, యం.నాగేశ్వరరావు, ఎ.శైలజ, డి.జగదీష్ లను ఎన్నుకున్నారు. జిల్లా మహాసభ ప్రతినిధులుగా జి.హెచ్.యంలు కె.బద్రీనారాయణ, పి.వెంకటరమణ, యన్.సరళ, యన్.రాజశేఖర్ రెడ్డి, బి. ఆంజనేయులను ఎన్నుకున్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక ప్రక్రియ

*కోదాడ, నవంబర్ 22. ప్రభాతవార్త.*

:డిసెంబర్ 7 నుండి 10 వరకు హైదరాబాద్ లో జరిగే సీనియర్స్ మహిళా కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు సూర్యాపేట జిల్లా మహిళా జట్టు ఎంపిక ఈ నెల 24 ఆదివారం ఉదయం స్థానిక ఎమ్మెస్ జూనియర్ కళాశాల లో ఎంపికలు నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆడహక్ కమిటీ చైర్మన్,కన్వీనర్ భూలోకరావు,కర్తయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ఎంపిక లో పాల్గొనే మహిళా క్రీడాకారినులు 75 కేజీల లోపు బరువు కలిగి ఉండాలి అని అన్నారు. క్రీడాకారులు తమతో తమ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు తప్పనిసరిగా మ్యాట్ షూస్ ఉండాలని వారు తెలిపారు.

# మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలి

రాష్ట్రపతి అవార్డు గ్రహీత గద్దపాటి దానయ్య

**కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త** ఈనెల 23న నల్లగొండలో జరిగే మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయడం కోసం మండలంలోని అన్ని గ్రామాల నుండి మాదిగ మాదిగ ఉపకులాలను ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని రాష్ట్రపతి అవార్డు గ్రహీత, రెఫరెండం మాజీ సర్పంచి గద్దపాటి దానయ్య పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కట్టంగూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇటీవల భారత న్యాయస్థానం సుప్రీం కోర్ట్ తీర్పుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టి ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో హామీ ఇచ్చిన విధంగా వెంటనే జరగబోయే అసెంబ్లీ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి అమలు పరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేకమైన చొరవ తీసుకొని మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరగాలంటే సుప్రీంకోర్టు తీర్పును అమలుపరచుట కోసం చట్టసభల్లో బిల్లు ప్రవేశపెట్టడానికి బిల్లు ప్రవేశపెట్టే



వరకు మాదిగ మాదిగ ఉపకులాల పక్షాన కృషి చేయాలని వ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పులిగిల్ల అంజయ్య , చిత్రం శంకర్ మాజీ యంపిటిసిలు ఎడ్ల పద్మ పెదరాములు, చింత వెంకట నరసయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ మర్రి రాజరత్నం, మాజీ ఉపసర్పంచ్ ఊటుకూరి మహేశ్వరి యాదగిరి, ఊట్కూరి శ్రీను, మేడి నాగార్జున, నాయకులు బండారి శంకర్, మేడి విజయ్ కుమార్ స్వామి, చింత విష్ణు, మైనం అంబేద్కర్ , కత్తుల శంకర్, కత్తుల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2న మిర్యాల గూడలో సిపిఎం బహిరంగ సభ

*కట్టంగూర్, నవంబర్ 22, ప్రభాతవార్త*



డిసెంబర్ 2 న మిర్యాలగూడలో సిపిఎం జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు పిలుపునిచ్చారు. శుక్రవారం కట్టంగూరు మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవన్లో సిపిఎం జిల్లా మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2.3.4 తేదీలలో సిపిఎం నల్లగొండ జిల్లా 21వ మహాసభలు మిర్యాలగూడలో జరుగుతున్నాయని రెండో తేదీన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని దానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల మీద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చించి రానున్న కాలంలో పోరాటాలను ఉధృతం చేస్తున్నందుకు ఈ మహాసభ వేదిక కానున్నదన్నారు. అనేక హామీలు ఇచ్చిన ప్రభుత్వాలు హామీలు అమలు చేయకుండా పక్కదారి పట్టిస్తున్నారని హామీల అమలు కోసం ప్రతి ఒక్కరు పోరాటాలకు రావాలని, రానున్న కాలంలో ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహిస్తామన్నారు . ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు జాల రమేష్, కట్ట భిక్కయ్య, ఉట్కూరు యాదయ్య, గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరు సైదులు, వేముల బాలకృష్ణ, చిలుకల కృష్ణయ్య పాల్గొన్నారు.

## మహాలక్ష్మికి కుంకుమార్చనలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి.కార్తీకమాసోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకార్చనలు నిర్వహించారు.శుక్రవారం సందర్భంగా అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ కళ్యాణిల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో కుంకుమార్చనలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ గౌడ్ దంపతులు, ధర్మకర్తలు జెరిపోతుల పద్మ, తెలుసూరి సత్తమ్మ, భక్తులు జెరిపోతుల భరత్, మల్లెబోయిన శ్రీను, కాలురాం, దూదిమెట్ల స్రవంతి, పద్మ, మేడబోయిన మంగ, వేముల లక్ష్మి, సుజాత, పద్మ, యేళ్ళ పద్మ, పద్మ, రమ్య తదితర భక్తులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రానికి దాన్యం వచ్చిన రోజే ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలి

రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 22** శుక్రవారం ఆయన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలో ఉన్న కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు రైతులతో ముఖాముఖి మాట్లాడారు. అంతేకాక కొనుగోలు కేంద్రానికి వచ్చిన దాన్యం తేమ శాత్యాన్ని తేమ కొలిచే యంత్రం ద్వారా పరిశీలించారు.అనంతరం కేంద్రం నిర్వాహకురాలితో మంత్రి మాట్లాడుతూ తేమ సరిగా వస్తున్నదా? తూకం సరిగా చేస్తున్నాదా? అని అడిగారు. అంతేగాక సరైన తేమ,నాణ్యత ప్రమాణాలతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి అదే రోజే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు .దాన్యం విషయంలో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని అన్నారు . కొత్తపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో నిర్వాహకులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడే కొనుగోలు చేయడం, ధాన్యం అమ్మిన రైతులకు వెంటనే చెల్లింపులు చేస్తుండడం పట్ల మంత్రులు అభినందించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు మంత్రుల వెంట ఉన్నారు

## కాల్చడం నష్టదాయకం

*నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*




వరి కొయ్యలను కాల్చడం పర్యావరణానికి నష్టదాయకమని,దాని వల్ల కలిగే ఇతరత్రా నష్టాలను నివారించడానికి చేపట్టవలసిన సస్యరక్షణ చర్యలను రైతులకు అధికారులు వివరించారు.శుక్రవారం స్థానిక రైతు వేదిక లో నిర్వహించిన రైతుల అవగాహన సదస్సులో మండల వ్యవసాయ అధికారి కె.గౌతమ్ రైతులతో మాట్లాడుతూ వానాకాలం వరి పంట కోతలు పూర్తి కాగానే రైతులు వరి కొయ్యలను పొలాలలో కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం తో పాటు భూమిలో ఉన్న కోట్లాది సంఖ్యలోని ఉపయోగకరమైన బ్యాక్టీరియా, శిలీంద్రాలు చనిపోయి నేల నిర్జీవంగా మారుతుందని, పంటలు సరిగా పండకుండా దిగుబడి తగ్గే అవకాశం ఉందని అన్నారు.దీనికి బదులుగా పొలం దున్నేసమయంలో ఆ కొయ్యలు మురగడానికి ఎస్ఎస్‌పి (సింగిల్ సూపర్ ఫాస్ఫేట్) ని చల్లుకుని దున్నితే వరి కొయ్యలు తొందరగా కుళ్ళి భూమికి సేంద్రీయ కార్బనం అందజేస్తుందని , దీంతో రసాయన ఎరువులు యొక్క మోతాదును తగ్గించవచ్చని సూచించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు, మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆధ్యాత్మికతతో గ్రామాలలో ప్రశాంతం

...ఎరుగండ్లపల్లి అయ్యప్ప స్వాములకు పడిపూజ మెట్లు అందజేసిన
...కాంగ్రెస్ జిల్లా నాయకుడు పులిమామిడి నరసింహారెడ్డి

**మర్రిగూడ,22నవంబర్,ప్రభాతవార్త:** ఆధ్యాత్మికత,దైవ చింతన ప్రతి గ్రామంలో యువతకు కల్పించినట్లయితే ఆ గ్రామంలో ప్రశాంతతే కాకుండా మానసిక ప్రశాంతత లభిస్తుందని, గ్రామాభివృద్ధి యువతతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు పులిమామిడి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మర్రిగూడ మండలం ఎరుగండ్లపల్లి గ్రామంలో అయ్యప్ప స్వాములకు ఇత్తడితో తయారు చేయబడిన పడిపూజ 18 మెట్లను,అయ్యప్ప విగ్రహం,చెమ్మలను ఆయన సొంత ఖర్చులు 38 వేల రూపాయల నిధులతో స్వాములకు అందజేశారు. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి





రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పూర్తి చేయిస్తానని అన్నారు.అదేవిధంగా అనాథలు,వృద్ధులు,యువతకు ఉపాధి కల్పించడానికి తనవంతు సహకారం పూర్తి స్థాయిలో సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అనంతరం కాంగ్రెస్ జిల్లా నాయకుడు పులిమామిడి నర్సింహారెడ్డిని, మండల నాయకులు ఏడుదొడ్ల కృష్ణారెడ్డిని అయ్యప్ప స్వాములు శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు.

# చండూరులో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

చండూరు,22నవంబర్,ప్రభాతవార్త:



చండూరు మండలం ,మున్సి పాలిటీలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ బడుగుల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త కృషి చేయాలని ,పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచులు,ఎంపిటిసిలు గెలిపించుకోవాలని అన్నారు.పేద ప్రజలకు అండ తెలుగుదేశం పార్టీ జెండా ప్రతి కార్యకర్త ప్రతి గడప గడపకు తిరుగుతూ పార్టీ సభ్యత్వ నమోదును భారీ స్థాయిలో చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ మెంబర్ ఎండి షరీఫ్,మండల అడహక్ కమిటీ మెంబర్ అబ్బనబోయిన అంజయ్య యాదవ్,పార్లమెంట్ అడహక్ నెంబర్ శ్రీపతి రామ్‌రెడ్డి, గంట అంజయ్య, అవ్వారి సుబ్బారావు, బోడ భిక్షమయ్యగౌడ్,సాపిడి నరసింహ,సాయం కనకయ్య,యాట వెంకటేశం,పాశం రఘుపతి,చిలువేరు రాజు,తడక కోటేశ్వర్,కృష్ణతేజ,భూతరాజు నరసింహ,తదితరులు పాల్గొన్నారు.

# సదర్‌సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

రామన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త



ఈ నెల రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టే సదరన్ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని ఉత్తటూరు గ్రామంలో సమ్మేళనానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవసంఘం మండల అద్యక్షులు తిరుగుడు మల్లికార్జున్ మాట్లాడుతూ ఈ సమ్మేళ్ళనానికి సంఘం రాష్ట్ర నాయకులు, స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, జిల్లా మంత్రులు, పార్లమెంటుసభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు హాజరవుచున్నట్లు తెలిపారు. ఈ సమ్మేళనం విజయవంతానికి తనవంతు సాహాయంగా యాదవసంఘం తరుపున 30,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మల్లికార్జున్ ఈ సందర్భంగా అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి జంగిలి నరసింహ, ముక్కామల దుర్గయ్య, కల్లూరి నగేష్, నీల ఐలయ్య, బాతుక నరేష్, రేపాక లింగస్వామి, తీర్పాల వినయ్, కొత్తగూడెం మాజీసర్పంచి చిల్లర కైలాసం, నీల నరసింహ, గొర్ల నరేష్, నీల నరసింహ, మందే క్రిష్ణ, నీల మల్లేశం, చిల్లర ఆంజనేయులు, జెట్టి సత్యనారాయణ, జంగిల్ సత్యనారాయణ, నరసింహ, కోటిలింగం పాల్గొన్నారు.

# ఘనంగా గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి వేడుకలు

రామన్నపేట, నవంబరు22 ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధులు తెలంగాణ సాయుధపోరాట యోధుడు రామన్నపేట నియోజవర్గానికి మూడు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైన కామ్రేడ్ గుర్రం యాదగిరిరెడ్డి ఐదవ వర్ధంతిని శుక్రవారం సి.పి.ఐ పార్టీ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. యాదగిరిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా నర్సింహా మాట్లాడుతూ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ ప్రాంత ప్రజలకు అనేక సేవలు అందించిన ఘనత గుర్రం యాదగిరిరెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, కడమంచి జగన్నాధం, ఊట్కూరి భగవంతం, వీరమళ్ళ ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, కళ్ళం రాంచంద్రం, పర్సా సుదర్శన్, రచ్చ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పేదవారికి సేవ చేయడం అందరికీ ఆదర్శం


నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



సమాజంలో ఆర్థిక స్థితి అంతంతమాత్రంగా ఉండి చాలీచాలని బ్రతుకులు ఈడుస్తున్న నిరుపేదల అవసరాలను తీరుస్తూ ఎంతో మందికి సేవలు అందిస్తున్న నాయకులు బండ సాగర్ రెడ్డి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని లయన్స్ క్లబ్ నల్గొండ సభ్యులు మరియు స్థానిక నాయకులు ప్రశంసించారు.శుక్రవారం మండలంలోని చిన్న తుమ్మలగూడెం గ్రామంలో నల్లగొండ లయన్స్ క్లబ్ సహకారంతో బండారు సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో చలికాలంలో ఇబ్బందులు పడకుండా వృద్ధులకు రగ్గులను పంపిణీ చేశారు.కార్యక్రమంలో క్లబ్ సభ్యులు, స్థానిక నాయకులు , మాజి సర్పంచ్ దాసరి రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నట్టు సత్తయ్య, పులిపల్పుల యాదయ్య, కృష్ణారెడ్డి, రవీందర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, రాజు, వంగాల శ్రీనివాస్, వర్రె మల్లయ్య, బాత్క నరసింహ, పడమటి శ్రీనివాస్ రెడ్డి, కొనతం లచ్చిరెడ్డి, నల్ల నర్సిరెడ్డి, నల్ల మధుసుధన్ రెడ్డి, దంతూరి లింగయ్య, కొనతం తిరుమల్ రెడ్డి , గ్రామ నాయకులు, పెద్దలు వృద్ధులు పాల్గొన్నారు.

# వివాహానికి ఆర్థిక సహాయం

**నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త:** తనకు వివాహ పత్రిక అందించిన బిఎస్పీ నాయకుల కుటుంబానికి ఆర్థిక సహకారాన్ని అందించి అభినందనలు తెలిపారు మాజి సర్పంచ్. మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు మాజి సర్పంచ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కొండూరు శంకర్ దంపతులకు గ్రామ బిఎస్పీ నాయకులు మేడి రామలింగయ్య తన కుమారుడు మేడి శివ వివాహానికి రావాలని ఆహ్వాన మర్యాదపూర్వకంగా కలుసుకుని శాలువాతో సన్మానించి వివాహాహ్వాన పత్రికను అందించారు.కొండూరు శంకర్ దంపతులు సంతోషంతో వారి కుటుంబానికి రూ.10000/- అందించారు. నూతన దంపతులకు తమ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో బిఎస్పీ గ్రామ శాఖ అధ్యక్షుడు సిరిపంగి దిలీప్ కుమార్, జిల్లా కోశాధికారి మేడి వాసుదేవ్, బిఆర్ఎస్ నాయకులు గద్దపాటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# పేదలపాలిట వరం మునుగోడు ఎమ్మెల్యే సహకారం

మర్రిగూడ,22నవంబర్,ప్రభాతవార్త:

పేదలపాలిట వరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారం పేదల పెన్నిధిగా నిలిచిందని మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం తమ్మడపల్లి , యరుగండ్లపల్లి గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే సహకారంతో సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను శ్రీనివాస్ అందజేశారు.తమ్మడపల్లి,ఎరుగండ్లపల్లి గ్రామాలకు చెందిన కొట్టం కవిత,వాస భారతమ్మకు 60వేల రూపాయల చొప్పున మంజూరు అయిన చెక్కులను అందజేశారు.

# నేడు తాత్కాలికంగా రెండు గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేత

...మర్రిగూడ ట్రాన్స్‌కో ఏఈ వంశి

**మర్రిగూడ,22నవంబర్,ప్రభాతవార్త:** నేడు మర్రిగూడ మండల పరిధిలో శివన్నగూడెం,వట్టిపల్లి,మర్రిగూడ పరిధిలో మరమ్మత్తుల దృష్ట్యా రెండు గంటల వ్యవధి విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు మర్రిగూడ ట్రాన్స్‌కో ఏఈ వంశి ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు.విద్యుత్ సరఫరా అవుతున్న క్రమంలో తీగలకు అనుకుని ఉన్న చెట్లను,ఇతరత్రా ఆటంకంగా ఉన్నవాటిని తొలగించేందుకు 33/11,11 కెవి పరిధిలో ఆయా గ్రామాలలో ఉన్న ట్రాన్స్‌కో సిబ్బంది చర్యలు చేపట్టేందుకు ఈ అవకాశాన్ని ప్రజలు, వినియోగదారులు ,సిబ్బంది సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని ట్రాన్స్‌కో ఏఈ మండల ప్రజలను కోరారు.

# పార్టీ కార్యాలయ నిర్మాణానికి విరాళం

నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న కామ్రేడ్ అమరజీవి నర్రా రాఘవరెడ్డి స్మారక భవనం సిపిఐ(ఎం) పార్టీ కార్యాలయ నిర్మాణానికి పట్టణ కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త అద్దంకి కృష్ణమాచారి లక్ష రూపాయల విరాళాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో నిర్మాణం పూర్తయ్యాక భవనంలో విద్యార్థులకు కంప్యూటర్ కోచింగ్, నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకై , కార్మికులకు, నిరుపేదలకు, వృద్ధులకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి నిత్యం ఉపయోగపడే విధంగా కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజా ఉద్యమాలకు నిలకడగా ఉండాలని కోరారు.ప్రజలకు, ప్రజా ఉద్యమాలకు నెలవుగా నిర్మించబోయే ఈ స్మారక భవనానికి విద్యావేత్తలు, వ్యాపారులు, మేధావులు, రాజకీయ నాయకులు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆర్థిక చేయూతను అందించాలని కోరారు.కార్యక్రమంలో ఆ పార్టి రాష్ట్ర కమిటి సభ్యులు తుమ్మల వీరారెడ్డి, జిల్లా కమిటి సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు, చెరుకు పెద్దులు, మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు జాల యాదయ్య, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, ఆమానుల్లాఖాన్, నరేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# జన సమీకరణకు ఏర్పాట్లు చేయాలి



**నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త** నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం పిలుపుమేరకు నిర్వహించనున్న మాదిగ మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళన సమావేశాలకు భారీగా జన సమీకరణ చేసి విజయవంతం చేయాలని నక్కలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గ్రామంలో పర్యటించి గద్దపాటి సైదులును కోరారు.

# పేదలకు అపన్నహస్తం సీఎం సహాయ నిధి


పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పాలెం కృష్ణయ్య, మాజీ ఉపసర్పంచ్ సుర్గి లింగస్వామి, నాయకులు వలిగొంగ లక్ష్మయ్య, గోపగోని సత్తయ్య, కొండె శ్రీశైలం, తాటి సురేష్, పాలెం యాదయ్య, ఎరసాని రాములు పాల్గొన్నారు.

*చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :*
అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చేరిన పేద కుటుంబాలకు అపన్న హస్తం అందించేందుకు సీఎం సహాయ నిధి ఎంతగానో దోహదపడుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన గుమ్మి చరణ్ రెడ్డికి అరుదైన జీబీఎస్ వైరస్ సోకి అనారోగ్యానికి గురై హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకుని సీఎం సహాయ నిధి నుంచి రూ. 2.50 లక్షలు మంజూరు చేయించారు. సాయానికి సంబంధించి ఎల్వోసీ పత్రాన్ని నకిరేకల్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బాధితుడి తండ్రి గుమ్మి సురేందర్ రెడ్డికి అందజేశారు. కుటుంబ సభ్యులు అధైర్యపడొద్దని, వైద్యఖర్చులను తానే భరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్




# అయ్యప్పస్వామి పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం

*చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :*



చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో ఏర్పుల నర్సింహ్మా శుక్రవారం ఆయన నివాసంలో అయ్యప్పస్వామి పడిపూజను ఏర్పాటు చేశారు. నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పాల్గొని అయ్యప్పను దర్శించుకొని, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అయ్యప్ప స్వామి కీర్తనలు, భజనలతో ప్రాంగణమంత అయ్యప్ప స్వామి నామస్మరణతో మార్మోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల మాట్లాడుతూ దీక్ష ధారణతో ప్రతి ఒక్కరిలో ఏకాగ్రత, క్రమశిక్షణ, భక్తి భావం అలవడుతుందన్నారు. స్వామివారి పడిపూజ మహోత్సవంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ప్రజలకు అయ్యప్ప స్వామి కృపా కటాక్షాలు తప్పకుండా ఉండాలని, స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు చేకూరి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట్ల రవీందర్ రెడ్డి, గుత్తా లవకుమార్ రెడ్డి, సాగర్ల నాగరాజు, బడే లింగయ్య, తెల్సూరి సైదులు, నూతి తిరుమలేష్, ఈరటి మహేష్, గుండెపూరి తిరుమలేష్, ఎర్పుల యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి

*చిట్యాల నవంబర్ 22 ప్రభాతవార్త*



నల్లగొండలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్ పిలుపునిచ్చారు. ఏబిసిడి వర్గీకరణ సాధించడం, జాతికి జరుగుతున్న అన్యాయాన్ని వివరిస్తూ ఇంటింటికి ప్రచారం చేసి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని కోరారు. పార్టీలకతీతంగా మాదిగలంతా ఈ ఆత్మీయ సమ్మేళనానికి కదిలి రావాలని కోరారు. ఈ సమావేశంలో బోడ స్వామి, జనపల శ్రీను, దేశపాక రాజేష్, జిట్టా చంద్రకాంత్, గంగాపురం గణేష్ తదితరులు ఉన్నారు.

# నల్లగొండలో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి

ఓయూ విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ



**చిట్యాల రూరల్, నవంబర్ 22, ప్రభాతవార్త :** నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్.జీ కాలేజీ మైదానంలో శనివారం జరుగనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి స్వచ్ఛందంగా రాజకీయలకు అతీతంగా మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలని ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) విద్యార్థి నాయకుడు వలిగొండ నరసింహ కోరారు. ఈ కార్యక్రమానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ప్రొఫెసర్ కాశీంతో పాటు పలువురు మాదిగ ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాలు, ఎమ్మార్పీఎస్ నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ప్రస్తుతం మాదిగ జాతి యొక్క సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబందించిన విషయాలపై జాతీయ స్థాయి నుండి రాష్ట్ర, గ్రామస్థాయిలోనూ చర్చ జరుగుతున్న నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఏళ్లుగా ఉద్యమాలలో త్యాగాల పునాదులై పని చేసిన మాదిగలు తమ అభ్యున్నతి, సాధికారత, గుణాత్మక మార్పుల విధానపరంగా బీజం పడుతుండటంతో మాదిగలు ఆత్మీయ సమ్మేళనం ద్వారా జాతి ఐక్యతను చాటేందుకు మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజా ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగులు, విద్యార్థులు, జాతి బిడ్డలందరు విధిగా హాజరు కావాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు.

# పూలమాల వేసి నివాళులర్పించిన బొజ్జ చిన్న వెంకులు

**కేతేపల్లి, నవంబర్ 22, ప్రభాతవార్త:** కామ్రేడ్ బొల్లేపల్లి కొండయ్య మాజీ సర్పంచ్ మృతిచెందారు. వారి భౌతికకాయంపై సిపిఐ ఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జ చిన్నవెంకులు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్థ మారయ్య, సిపిఎం పార్టీ మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, మండల కమిటి సభ్యులు కోట లింగయ్య, మండల కమిటి సభ్యులు వంగూరు వెంకన్న, పెరికే మల్లయ్య, స్థానిక ఎంపిటిసి, సర్పంచ్‌లు వారి భౌతికగాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.



# మండల స్థాయి విజేతలు.. చేతన విద్యార్థులు

*నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన పివిఆర్ చేతన హైస్కూల్ కు చెందిన విద్యార్థులు జన విజ్ఞాన వేదిక తెలంగాణ చెకుముకి సైన్స్ సంబురాలు - 2024లో మండల స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షలలో విజేతలుగా నిలిచారని ఆ పాఠశాల కరెస్పాండెంట్ డా॥పుచ్చకాయల వెంకట్ రెడ్డి తెలిపారు. కేవలం పాఠ్య పుస్తకాలే కాకుండా ఇతర మాధ్యమాలను, ఐఐటి ఫౌండేషన్‌తో విద్యార్థులకు అందిస్తున్న బోధన కారణంగా ఇంతటి విజయాన్ని సాధించారని ఆయన తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు మెడల్స్, బహుమతులను అందజేసి అభినందించారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వారికి అభినందనలు తెలిపారు.

# ప్రజాపాలన కార్యక్రమాలపై అవగాహన



**నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలను ప్రభుత్వం ఊరూరా వాడవాడనా చేపట్టింది. కార్యక్రమాలలో బాగంగా మండలం లోని అమ్మనబోలు, బ్రాహ్మణ వెల్లెంల, నార్కట్‌పల్లి గ్రామ పంచాయితీ లలో ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ కార్యక్రమాలను వేముల పుష్ప ఆధ్వర్యంలో కళాజాత కార్యక్రమం ద్వారా ప్రజలకు వివరించారు. కార్యక్రమాలకు ఎంపిడిఓ ఉమేష్, ఎంపిఓ సుధాకర్, ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు , ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మద్ది లింగయ్యకు ఘన నివాళులు


*చిట్యాల, నవంబర్ 22, ప్రభాతవార్త*



రైస్ మిల్లర్స్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు మద్ది లింగయ్య కు సిపిఎం పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు. లింగయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఆయన పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిట్టా సరోజ, బొబ్బలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మీనారాయణ, అక్కెనపల్లి నాగయ్య, జిట్టా స్వామి, ఏళ్ల మారయ్య, కడగంచి నరసింహ, బాతుక మల్లారెడ్డి, బత్తుల రమేష్, శేఖర్ తదితరులు ఉన్నారు.

# పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

**నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త** పేద ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ హోదాలో శుక్రవారం ఆమె హైద్రాబాదు నుండి ఖమ్మం వెళ్తున్న ఆమెను మార్గమధ్యలో నార్కట్‌పల్లిలో ఆర్యవైశ్యుల విజ్ఞప్తి మేరకు ఆగడంతో మండల ఆర్యవైశ్య నాయకులు ఆమెను సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు అభివద్ధి సంక్షేమ పథకాలను అంది స్తుందని, పేద ఆర్యవైశ్యులకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పాల్వాయి భాస్కర్ రావు, పట్టణ అధ్యక్షుడు ఇడుకుళ్ళ భిక్షమయ్య, దోసపాటి విష్ణుమూర్తి, ప్రసాద్, సల్ల వాసుదేవ్, బాశెట్టి శ్రీనివాస్, పసునూరి చంద్రశేఖర్, ఇడుకుళ్ళ సంపత్ పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రం అనేక అంశాలలో దేశంలోనే అగ్ర భాగాన ఉంది

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ,నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 22**

శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఉదయాదిత్య భవన్లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ సంఖ్య మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతన ప్రభుత్వ హాయంలో ప్రజలు కోరుకున్న మార్పు స్పష్టంగా కనబడుతున్నదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు అన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. దాన్యం సేకరణలో గతంలో అస్తవ్యస్త విధానాల వల్ల 50 వేల కోట్ల రూపాయల బాకీ పడగా, ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వానాకాలం ధాన్యం సేకరణలో ఎంతో పురోగతి ఉందని అన్నారు .దేశంలో అత్యధికంగా వరి పండించే రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రం అగ్ర భాగాన నిలిచిందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు తీర్చేందుకు సమస్యలను జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దృష్టికి తీసుకువస్తే సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు . రాష్ట్రంలో ఈ సంవత్సరం 40 లక్షల ఎకరాలలో సన్నధాన్యాన్ని పండించడం జరిగిందని, ధాన్యంతో పాటు, సమగ్ర కుటుంబ సర్వే తదితర అంశాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రభాగాన నిలిచిందన్నారు .ఎందులోనూ గత ప్రభుత్వం కంటే ప్రస్తుత ప్రభుత్వం వెనుకబడి లేదని ఆయన తెలిపారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ దేశవ్యాప్తంగా 780 జిల్లాలలో కమిటీలను ఏర్పాటు చేసుకొని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నదని తెలిపారు

. అ ది. కా ం ు ల ు

ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వ పథకాలపై తమకు అభిప్రాయాన్ని తెలియజేస్తే కేంద్ర ప్రభుత్వం ద్వారా నిధులను తీసుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించి సమస్యల పై మాట్లాడి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు. సమావేశానికి అధ్యక్షత వహించిన నల్గొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను సరైన విధంగా వినియోగించుకునేందుకు జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం ద్వారా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ ద్వారా సాధ్యమైనన్ని కేంద్ర నిధులను జిల్లాకు తీసుకువచ్చి జిల్లా అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా సుమారు 92 ప్రభుత్వ పథకాలు ఉన్నప్పటికీ వాటి ద్వారా జిల్లా ప్రజలు పొందే లబ్ది తక్కువగా ఉందని, అయితే ఈ కమిటి ద్వారా పూర్తిస్థాయిలో నిధుల వినియోగానికి కృషి చేసేందుకు జిల్లాలోని మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, శాసనమండలి సభ్యుల ద్వారా కృషి చేస్తామని, ఎప్పటికప్పుడు సమస్యలను పార్లమెంటులో ప్రస్తావించి నిధులు తీసుకొస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను గ్రామాలలో అమలు చేసి గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని చెప్పారు. వ్యవసాయంపై సమీక్ష సందర్భంగా ఆయిల్ పామ్ కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని, జిల్లాలో వ్యవసాయ పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలను రూపొందిస్తున్నట్లు ఆమె తెలిపారు. మిర్యాలగూడ, నాగార్జున సాగర్, తుంగతుర్తి, నకిరేకల్, దేవరకొండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ,కుందూరు జైవీర్ రెడ్డి, మందుల శామ్యూల్, మాట్లాడుతూ ధాన్యం అమ్మకంలో రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని, మిల్లర్ల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, అకాల వర్షాల వల్ల నష్ట పోయిన రైతులకు పరిహారం ఇచ్చేలా చూడాలని కోరారు. ఇందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ ఆయిల్ పామ్ తోటల పెంపకం ద్వారా రైతుల సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని, రైతులు పంటల మార్పిడి విధానాన్ని పాటించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు మనసుపెట్టి అవగాహన కల్పిస్తే ఆయిల్ పామ్ తోటలు పెంచేందుకు మంచి అవకాశం కలుగుతుందని, ఎక్కడ వీలైతే అక్కడ ఆయిల్ పామ్ తోటలు పెంచాలని ,ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందుకు బాధ్యత తీసుకోవాలని, దేశంలో ఎక్కువగా వరి పండిస్తున్నది తెలంగాణ రాష్ట్రం మాత్రమేనని అన్నారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ఏర్పాటుకు వెంటనే చర్యలు తీసుకోవాలని లేదంటే కాంట్రాక్టర్ రద్దు చేస్తామని ఆయన పతంజలి స్వచ్ఛంద సంస్థను హెచ్చరించారు. భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ ఆయా విషయాల పై జరిగిన సమీక్ష సందర్భంగా మాట్లాడారు. పౌరసరఫరాలు, ఉద్యాన, గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలపై సమీక్ష జరిగింది జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ , మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, అదనపు కలెక్టర్ జె .శ్రీనివాస్ ,జిల్లా అధికారులు, తదితరులు హాజరయ్యారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**చిలుకూరు, నవంబర్ 22 ప్రభాతవార్త :**



రైతులు దాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం ప్రకటించిన మద్దతు దరలకు విక్రయించి రైతులు అభివృద్ధి చెందాలని జాయింట్ కలెక్టర్ పి.రాంబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాట్ చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశిలించారు. అనంతరం మండల పరిషత్ కార్యలయం, తహశీల్దార్ కార్యాలయాలలో రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వం చేపట్టిన కుటంబ సమగ్ర సర్వే సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. డాటా ఎంట్రీలు త్వరగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ దృవకుమార్, ఆర్ఐలు సీతయ్య, స్వేత, వ్యవసాయ అధికారి శ్రీదర్, శిరీష తదితరులున్నారు.

# నడిగూడెం వాసికి డాక్టరేట్

**నడిగూడెం, నవంబర్ 22 , ప్రభాతవార్త.**



నడిగూడెం గ్రామానికి చెందిన బుస సురేష్ కు వృక్షశాస్త్రంలో డాక్టరేట్ లభించింది. మొట్ట మొదటి డాక్టరేట్ పొందిన వ్యక్తి బుస్సా సురేష్ ఆంధ్రప్రదేశ్ లోని జగ్గయ్యపేట వాగ్దేవి విద్యా సంస్థల అధినేతగా ఆయన ఉన్నారు. ఎం ఎస్ సి వృక్ష శాస్త్రం విద్యాభ్యాసం పూర్తిచేసిన ఆయన గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుండి వృక్షశాస్త్రం లో పరిశోధన పిహెచ్డి డిగ్రీ విజయవంతంగా పిహెచ్డి పూర్తి చేశారు. పేపర్ ప్రజెంటేషన్ తో ఆయన శుక్రవారం పి హెచ్ డి డిగ్రీ అందుకున్నారు ఈ పి హెచ్ డి పరిశోధన ద్వారా పొందినట్లు ఆయన తెలిపారు. టైనోస్పోరా ఫార్మలి అనే కొత్త ఔషధ మొక్క ద్వారా వెలికితీసిందనీ తెలిపారు, ఇది యాంటీఆక్సిడెంట్ లక్షణాలు యాంటీఫంగల్ లక్షణాలు యాంటీబాక్టీరియల్ లక్షణాలు యాంటీక్యాన్సర్ లక్షణాలు ఇందులో ఔషధ గుణాలు కలిగి ఉన్నాయని వైద్య రంగానికి ఎంతో దోహద పడతాయని ఆయన అన్నారు. ఈ అవకాశం జన్మనిచ్చిన తల్లిదండ్రులకు , నాగార్జున యూనివర్సిటీ కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మార్గదర్శకులు, గ్రామ, కుటుంబం, స్నేహితులకు, అపూర్వమైన మద్దతు కోసం ధన్యవాదాలు తెలిపారు. పలువురూ ఆయనికి శుభాకాంక్షలు తెలిపారు భవిష్యత్తులో ఆయన ఎన్నో పరిశోధనలు జరిపి అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.

# ప్రజా ప్రతినిధులు, అధికారుల సహకారంతో నల్గొండ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరందించేందుకు కృషి చేస్తా

## రాష్ట్ర రోడ్లు ,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి





**నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త నవంబర్ 22** శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ మూసి నది వల్ల అనేక రోగాలు వస్తున్నాయని, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రమాదకరమైన నది మూసీ నది అని అన్నారు .అలాంటి మూసి నదిని ప్రక్షాళన చేసేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని తెలిపారు. జిల్లా మంత్రులు, ఎంపీలు, శాసనసభ్యుల సహకారంతో ఎస్ఎల్బీసీని శివన్న గూడెం, ధర్మారెడ్డి, పిల్లాయిపల్లి వంటి అన్ని కాలువల నిర్మాణాలను పూర్తి చేసి ప్రతి గ్రామానికి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామన్నారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామానికి డాంబర్ రోడ్లు వేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారని మంత్రి తెలిపారు .400 కోట్ల రూపాయలతో నల్గొండ మున్సిపాలిటీలో పనులు నడుస్తున్నాయని, వచ్చే వేసవి నాటికి ప్రతిరోజు ఇంటింటికి నీళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామన్నారు. నిరుద్యోగులకు నైపుణ్య అభివృద్ధి సంస్థను ఏర్పాటు చేస్తున్నామని వారికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. వచ్చే నెలలో మహిళలకు టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మింవహి ఇస్తామని, ప్రతి నియోజకవర్గంలో 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ హాస్టల్లుఏర్పాటు చేస్తున్నామని, అందులోనే అన్ని వసతులు కల్పించనున్నామని తెలిపారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు కందూరు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ప్రజలకు ఆరూ గ్యారంటీలను అమలు చేస్తున్నదని,పేద ప్రజల మేలుకోసం పని చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి పనిని చేస్తామని, ఎస్ ఎల్ బి సి పూర్తి చేస్తామని ,ప్రజలకు ఇచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చేందుకు కృషి చేస్తామన్నారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేస్తున్న కృషి మరువ లేనిదన్నారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, నగరికల్ శాసనసభ్యులు వేముల వీరేశం రాష్ట్ర సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ ఆలేఖ్య పుంజల, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ ,డిసిసిబి అధ్యక్షులు, జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్,డి ఆర్ ఓ అమరేందర్ ,ఆర్డిఓ అశోక్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం.

మోత్కూర్ నవంబర్ 22 ప్రభాతవార్త

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సమస్య లను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థుల రాజకీయ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎడ్ల నరేష్ యాదాద్రి భువనగిరి జిల్లా యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు జిల్లా కలెక్టర్కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు అవసరం లేని చోట మురికి కాలువ నిర్మిస్తూ అవసరం ఉన్నచోట సరైన పద్ధతిలో మురికి కాలువ నిర్మాణం చేయడం లేదని మరియు చెరువు తూమును మూసివేసి చెరువు పరిసర ప్రాంతంలోని పోతాయిగడ్డ ఎస్బిహెచ్ బ్యాంకు వద్ద నీటి నిల్వ



ఎక్కువ ఉండటం వలన రోడ్డు చెడిపోతుందని వారు కోరారు కళా పోతన భవన ప్రాంతంలో చెరువు శిఖంలో మురికి కాలువ నిర్మించడంలో అంతర్యం ఏమిటి అని వారు కోరారు ఈ కార్యక్రమంలో పాలడుగు సాయి పందుల విగ్నేష్ బుర్ర సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ హాస్టల్ ను తనిఖీ చేసిన కలెక్టర్

భువనగిరి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త

:భువనగిరి పట్టణంలోని తారకరామ్ నగర్ లో గల ఎస్సీ, ఎస్టి హాస్టల్ ను శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సన్న బియ్యం లో నాణ్యత లేక పోవడం తో అన్నం లద్దుగా ఉందని, ఏజెన్సీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పునరావృతం కాకుండా చూడాలన్నారు . విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని హాస్టల్ వార్డెన్ ను హెచ్చరించారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్మొహమాటంగా



తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## వీరవెల్లి గొర్ల కాపరుల సంఘం అధ్యక్షులుగా దయ్యాల మహేష్

భువనగిరి రూరల్ నవంబర్ 22 ప్రభాతవార్త

:భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో శుక్రవారం బీరప్ప గొర్ల పెంపకం దారుల సహకార సంఘం ఎన్నికలు నిర్వహించారు. బీరప్ప గొర్ల కాప రుల సహకార సంఘం అధ్యక్షులుగా దయ్యాల మహేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉ పాధ్యక్షులుగా రేగు మహేష్, కార్యదర్శిగా తోటకూర అశోక్, డైరెక్టర్లుగా మోటే ఉప్పలయ్య, రేగు అండాలు, రేగు సుగుణమ్మ, జట్ట శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారిని పెద్ద కురుమ అయిన రేగు బీరప్ప సంఘం సభ్యులను శాలువాల తో సన్మానం చేసి నూతన కార్యవర్గానికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు రేగు ఇస్తారి, రేగు అంజయ్య, రేగు వెంకటేష్, రవీందర్, ముత్తయ్య, సహకార సంఘం సభ్యులు పాల్గొన్నారు



## అయ్యప్ప భక్తులకు విప్లవ్‌కుమార్ అన్నదానం

చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ య్యప్పదీక్ష మాల ధారణ స్వాములకు నిత్య అన్నదానంలో భాగంగా రెండో రోజు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు పబ్బు రాజుగౌడ్-అరుణ దంపతుల వివాహ వార్షికోత్స వంను పురస్కరించుకుని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు బత్తుల విప్లవ్‌కుమార్-వాణిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. దీక్ష సన్నిదానంలో ప్రత్యేక పూజల అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సందగళ్ల సతీష్‌గౌడ్, ఊడుగు రమేష్‌గౌడ్, దేప రాజు, తోర్పునూరి రవి, పబ్బు శ్రీకాంత్, చింతకింది గణేస్, అన్నదాన నిర్వాహకులు తోర్పునూరి నర్సింహా, సన్నిదాన గురుస్వాములు చెవగోని మహేష్‌గౌడ్, ఐతరాజు శ్రీనివాస్, బత్తుల మల్లేశం, పోల్దాస్ రాజు, మారగోని గణేష్, కల్లెం నాగరాజు, మేకల అనిల్, మీసాల శ్రీకాంత్, జగన్, చెరుకు రాకేష్, మార్గం శేఖర్, అప్పిడి శేఖర్‌రెడ్డి, శివ, చెవ్వగోని శ్రావణ్, శ్రీకాంత్, గుండు రాజు తదితరులున్నారు.



## నరసింహస్వామి హుండీ ఆదాయం లెక్కింపు.

మఠంపల్లి నవంబర్ 22 ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహ స్వామి హుండీ



ఆదాయం శుక్రవారం లెక్కించారు210824 నుండి 221124 వరకు ఐదు నెలలకు గాను ప్రధాన హుండీ ద్వారా 12,99,226 రూపాయలు అన్నదానం ఉండి ద్వారా 94,110 రూపాయలు మొత్తం 13,93,336 రూపాయలు భక్తులు కానుకల రూపంలో స్వామివారికి సమర్పించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఆలయ కార్యనిర్వాహణాధికారి సిరికొండ నవీన్ తెలిపారు హుండీ లెక్కింపు పర్యవేక్షణ అధికారిగా మిర్యాలగూడ డివిజన్ ఇన్స్పెక్టర్ బి ఏడుకొండలు వ్యవహరించారన్నారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి సేవా సమితి వారు అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు

## హిందువులంతా ఐక్యంతో సనాతన ధర్మాన్ని ఆచరించాలి

గరిడేపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త



: దేశంలోని హిందువులంతా ఐక్యంగా నడుచుకుంటూ సనాతన ధర్మాన్ని ఆచరించాలని హిందూ చైతన్య రథయాత్ర ఇన్చార్జ్ బంటు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని పొనుగోడు గ్రావ ంంలో నిర్వహించిన రథయాత్ర ఊరేగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. హిందువులను విడగొట్టి సనాతన ధర్మాన్ని చిన్నాభిన్నం చేసేందుకు కొన్ని అరాచక శక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని హిందువులను దీనిని గమనించి నడుచుకోవాలన్నారు. హిందూ అంటే ఒక ద్విగ్నికృతమైన జీవన విధానమని కావున ప్రతి ఒక్క హిందువు దీనిని తప్పక ఆచరించాలన్నారు ఈ కార్యక్రమంలో వేద పండిత సమానులు శ్రీ గన్నా లింగయ్య, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు, ధర్మజాగరణ సమితి మండల అధ్యక్షురాలు కీత సరోజినమ్మ, బుడిగం అంజమ్మ, సుందరి లలిత, బాల్తు నాగమణి, మలికంటి సునీత, మండవ నాగమణి, బత్తిని వీరమ్మ, మలికంటి యశోద, మలికంటి సుధారాణి, బత్తిని నిర్మల, బాల్తు వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి వార్త

## డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందిద్దాం:

బీబీనగర్ నవంబర్ 22, ప్రభాతవార్త:

గంజాయి డ్రగ్స్ మహమ్మారి ని కూకటి వేళ్ళతో పెకిలించి డ్రగ్స్ లేని సమాజాన్ని రూపొందిద్దామని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మంద కిరణ్ పేర్కొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ ప్రభాకర్ రెడ్డి డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సే నో టు డ్రగ్స్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిరణ్ మాట్లాడుతూ దేశం ఔన్నత్యాన్ని నిలబెట్టా గల శక్తిసామర్థ్యాలు ఉన్న యువత నేడు మత్తులో పడి శక్తిసామర్థ్యాలను కోల్పోయి నిర్వీర్యమై నిస్తేజంగా నిస్తేజంగా మారుతున్నారని అన్నారు. యువతను చైతన్యపరిచేందుకు ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని దానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల నాయకులు వోల్దాస్ శ్రవణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## హింద్ వేర్ పరిశ్రమ గోదాంలో అగ్నిప్రమాదం

బీబీనగర్ నవంబర్ 22, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో గల హింద్ వేర్ పరిశ్రమ గోడౌన్ లో శుక్రవారం అగ్నిప్రమాదం సంభవించింది. వివరాల్లోకి వెళ్తే గోడౌన్ పక్కన ఉన్న పంట పొలాల్లో గడ్డి కాల్చుతుండగా ప్రమాదవశాత్తు గోడౌన్ లోకి మంటలు వ్యాపించాయి. దింతో వెంటనే గోడౌన్ సిబ్బంది అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. కొంతమేర ఆస్తినష్టం వాటిల్లినప్పటికి ఎలాంటి ప్రాణ నష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

## డిగ్రీ కళాశాల బస్ డిపో ఏర్పాటు చేయాలని సంతకాల సేకరణ.

మోత్కు నవంబర్ 22 ప్రభాతవార్త.

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బస్ డిపో ఏర్పాటు చేయాలని కోరుతూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం మోత్కూర్ కొత్త బస్టాండ్ నుండి సంతకాల సేకరణ మొదలుపెట్టారు వెనుకబడిన ప్రాంతంలో డిగ్రీ కళాశాల బస్ డిపోలేక పేద విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు మూడున్నర దశాబ్దాల మోత్కూరు ప్రాంత చిరకాల కోరిక" ను అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నాయకులు అర్ధ ప్రతాప్ రెడ్డి, దామరోజు సత్యనారాయణ మహేందర్, మధు రఘుపతి తదితరులు పాల్గొన్నారు



## నీరుపేదలకు చీరలు పంపిణీ

అడ్డగూడూరు, నవంబర్ 22 ప్రభాతవార్త:

మోత్కూర్ సెయింట్ ఆన్స్ విద్యాసంస్థల సంస్థ చైర్మన్ విజయ మరియన్న తన స్వగ్రామమైన గోవిందపురంలో శుక్రవారం 30 నిరుపేద ఎస్సీ కుటుంబాలకు చీరలు పంపిణీ చేశారు. మారుమూల గ్రామంలో పుట్టి అంచలంచెలుగా ఎదిగి విద్యాసంస్థల స్థాపించి పేద విద్యార్థులకు అండగా నిలుస్తున్న వారిని గ్రామస్తులు, కాలనీవాసులు అభినందించారు. కార్యక్రమంలో వంగూరి పేతురు, బుర్రు అనిల్ కుమార్, ఇందిరమ్మ స్వరూప, సబిత, సోమనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రెవిన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని

### -సబ్ కలెక్టర్ కార్యాలయంలో...రైతు ఫిర్యాదు

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*

ఇతర చోట అనుమతులు తీసుకొని తన పట్టా భూమిలో మట్టి త్రవ్వకాలు చేపట్టారని, అడిగితే దౌర్జన్యం చేస్తున్నారనిదామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన రైతు ధీరావత్ మోతీరామ్ సబ్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. శుక్రవారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ రాళ్లవాగుతండా శివారులోని సర్వే నెంబర్ 301/2లో తన తండ్రి పేరిట మూడు ఎకరాల 35 గుంటల వ్యవసాయ భూమి ఉందని కాగా కొద్ది రోజులుగాశ్రీఎస్‌సిఎల్ ఇన్ఫ్రాటెక్ లిమిటెడ్ చెందిన వారు భారీ యంత్రాలతో మట్టిని తోడుతూ టిప్పర్లతో తరలిస్తున్నారని తెలిపాడు. ఇదేమిటని వారిని ప్రశ్నించగా ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని పేర్కొంటూ మట్టిని తోడేస్తున్నారని తెలిపారు. ఈ విషయమైగట్టిగా నిలదీయడంతో వారు చూపిన అనుమతి పేపర్లలో సర్వే



నెంబర్ 439లో 9.22 గుంటల్లో మైనింగ్ చేసుకునేందుకు అనుమతి పొంది ఉన్నారని, కానీ అదే భూమికి అనుకొని ఉన్న తమ పట్టా భూముల్లో కూడా మైనింగ్ చేస్తున్నారని ప్రశ్నిస్తే దౌర్జన్యంచేస్తున్నారని అందోళన వ్యక్తం చేశారు. ఈ విషయమై వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా భూములకు హద్దులు రెవిన్యూ వాళ్లునిర్వహించాలని చెబుతున్నారని, రెవిన్యూ వారికి ఫిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని అవేదన వ్యక్తం చేశారు.

# ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### -పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*

పశువర్ధకశాఖలో సేవాభావంతో పనిచేస్తున్న గోపాలమిత్రులు ప్రభుత్వ వైద్య సిబ్బంది అందుబాటులో లేని గ్రామాల్లోతమ సేవలను అందిస్తూ పశు సంపద సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్న గోపాలమిత్రుల అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మిర్యాలగూడ మండలం అలగడప పశువైద్యాధికారిణి డాక్టర్ నాయిని దుర్గారమాదేవి అన్నారు. గోపాలమిత్రుల అధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరంలో అమె మాట్లాడుతూ పశు సంపదను రోగాల భారి నుండి కాపాడుకునేందుకు రైతులు గోపాలమిత్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిబిరంలో 59 దూడలకు నట్టల మందు తాగించారు.



ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారి వెంకటేశ్వర్లు, పశువైద్య సహాయకులు శ్రీకాంత్, సుభాని, గోపాలమిత్రుల సూపర్‌వైజర్ శివారెడ్డి, గోపాలమిత్రులు వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హరికృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి సాగుపై క్షేత్రస్థాయి పరిశీలన

*త్రిపురారం ప్రభాతవార్త.*

తక్కువ నీటి సాంద్రతతో ఎక్కువ దిగుబడి నివ్వడంతో పాటు కూలీల కొలతలు అధిగమించే నేరుగా వరి విత్తే పద్ధతులపై రైతుల్లో అవగాహన కల్పించాలని వరి పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పద్మావతి అన్నారు. హైదరాబాదులోని రాజేంద్రనగర్ కేంద్రంగా పనిచేసే భారతీయ వరి పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారుల బృందం స్థానిక కంప సాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం పరిధిలో జిల్లాలో వరి పరిశోధన స్థానం,భారతీయ స్టేట్ బ్యాంక్ సంయుక్త ఆధ్వర్యంలో అమలవుతున్న నేరుగా వరి విత్తే పద్ధతి ద్వారా సాగవుతున్న వరి పంటలను మండలంలోని నీలాయిగూడెం, సత్యనారాయణపురం గ్రామాలలోని రైతుల పంట పొలాలు సందర్శించి వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.



ఈ పద్దతి వల్ల వారికి కలిగిన ప్రయోజనాలు, అధునాతనమైన శాస్త్ర సాంకేతికతతో పాటు స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు అందిస్తున్న శిక్షణ, పంట సాగులో మెలకువలు, సూచనలు సలహాలను తమకు ఎంత ఉపయుక్తంగా ఉంటుందని రైతులు కంచి సోమయ్య, రాగం మల్లయ్య, ప్రసాద్ లు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్బిఐ ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ అర్పిత, కేవీకే కార్యక్రమాల సమన్వయకర్త డాక్టర్ శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు చంద్రశేఖర్, శ్రీనివాస్,అజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# స్వావలంబన దిశగా పయనించాలి

*త్రిపురారం. ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి మహిళ స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా చేరి ఇందిరా క్రాంతి పథం ద్వారా అందిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని ఏ పీ ఎం.ఎస్. అశోక్ కుమార్ అన్నారు. తెలంగాణ సంబరాలలో భాగంగా నిర్వహిస్తున్న ఇందిరా మహిళా శక్తి గ్రామ సంఘాల ప్రత్యేక సమావేశంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలోని 5వ సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ప్ సహిత్య భాగస్వామ్యంతో ఈనెల 14 నుండి వచ్చే నెల 9 వరకు నిర్వహిస్తున్న గ్రామ సంఘాల ప్రత్యేక సమావేశంలో ఇందిరా మహిళా శక్తి ద్వారా అందిస్తున్న రుణాలతో పాటు బ్యాంకు లింకేజ్, స్వయం సహాయక సంఘాల సభ్యులకు భీమా పథకం, నూతన సంఘాల ఏర్పాటు, సిఐఎఫ్ రుణాలు, స్త్రీ నిధి, వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు వాటిని ఎలా సద్వినియోగం చేసుకోవాలి, క్రమం తప్పకుండా రుణ



చెల్లింపులు, సంఘ పారదర్శక నిర్వాహన కొరకు నిరంతరం సంఘ సభ్యుల సమావేశంలో సంఘ పటిష్ఠత, జీవనోపాదుల పెంపు తదితర అంశాలపై సమావేశంలో చర్చించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసి దేవ్ సింగ్, సంఘ బంధం కార్యవర్గ సభ్యులు, జువీతి లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక దీపోత్సవం

*మేళ్లచెరువు నవంబర్ 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో శు క్రవారం కార్తీక దీపోత్స వాల కార క్రమాల్లో భాగంగా కార్తీక దీపోత్స వములు, దీప ప్రార్ధనలు, ఆకాశ దీపోత్స వములు, కార్తీక అర్చనలు, అభిషేకములు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో, శ్రీగోదా భూనీల సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, ప్రియా నగర్‌లో వేం చే సియున్న శ్రీవేణుగోపాలస్వామిఆలయ ంలో, శ్రీకోదండ రామాలయంలో, శ్రీవిజయ గణపతి దేవాలయంలో కార్తీక దీపప్రార్ధనలు, ఆకాశ దీపోత్స వములు, సామూ హిక సహస్రనామ కుంకు మార్చనలు, పంచామృత అభిషే కములు, హారతులు, దైవ నామ స్మరణ భజనలు, గుడిసేవల ు, విశేష అర ్చనలు, పూజలు ఘ నంగా జరిగా యి. ఈ కార్యక్రమాల్లో కొం డపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవి ష్ణువర్ధనశర్మ, శివధ నుం జయ శర ్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర ్మ, నరసింహాదుని రంగభట్టాచార్యులు, సు దర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, జోస్యుల శ్రీరామచంద్రమూర్తి, బొర్రా రాజగోపాలం, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామదేవ శివాచార్యతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# లగచర్ల భూ బాధితులపై ప్రభుత్వ దౌరణి నశించాలి

### -సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ప్రకాష్‌నాయక్

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*



ఫార్మాసిటీ భూ సేకరణ పేరుతో లగచర్ల గిరిజనులు వారి భూములపై ప్రభుత్వ నిరంకుశ వైఖరి సరైందికాదని సేవాలాల్ సేనజిల్లా అధ్యక్షుల ధనావత్ ప్రకాష్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూతెలంగాణలో గిరిజనులకు రక్షణ లేకుండా పోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజనుల, గిరిజన విద్యార్థుల పట్ల చూపుతున్నవుటినిరంకుశత్వ దోరణిపై రాబోయే కాలంలో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేనమిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు దాస్రునాయక్, జిల్లా నాయకులు సచిన్‌నాయక్, రామ్‌సింగ్‌నాయక్, రాందాస్‌నాయక్, , నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కుక్‌పోస్ట్‌కి దరఖాస్తుల అహ్వానం

### ఎంఇఓ బాలునాయక్

*మిర్యాలగూడ, నవంబర్ 22 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలం తుంగపహాడ్ తెలంగాణ మోడల్‌స్కూల్‌లో అవుట్‌సోర్సి ంగ్ ప్రాతిపదికన హెడ్‌కుక్ పోస్టు భర్తీకి దరఖాస్తులుఅహ్వానిస్తున్నట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి బాలునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ45ఏళ్ల లోపు వయసు కలిగిన 7వ తరగతి చదివి వంట నైపుణ్య అనుభవం కలిగిన మండలానికి చెందిన మహిళలు దరఖాస్తుకు అర్హులని పేర్కొన్నారు. అసక్తి ఉన్న మహిళలు ఈనెల 30 లోపు తమ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని కోరారు.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మహిళా సమాఖ్య సమావేశం ఏర్పాటు

### -ఏపీఎం చంద్రశేఖర్

*మాడుగులపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త :*

మాడుగులపల్లి మండలం గోపాలపురం విఓ ప్రత్యేక సమావేశానికి ఏపీఎం బాపపాక చంద్రశేఖర్ హాజరై ఎజెండాలోని అంశాలు చర్చించారు. సంఘంలో లేని వారిని సంఘాలలో చేర్పించటం, ఇందిర మహిళా శక్తి కార్యక్రమం,ఋణ భీమా పథకం ,ప్రమాద భీమా పథకం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు,యూనిఫాంల తయారీ, ద్వారా బజార్ ఏర్పాటు, బ్యాంకు లింకేజి కార్యక్రమం, వడ్డీలేని ఋణాలు, ఎంటర్ ప్రైజెస్ ఏర్పాటు అదే విధంగా పాడి గేదెలు, స్త్రీ నిధిలో లోన్ రిక్వెస్ట్ చేసిన ఐదుగురు మహిళలకు ఉపాధిహామీ పథకం ద్వారా షెడ్డు,అజోల మరియు వర్మికం పోస్టు తీసుకునుటకు తీర్మాణం చేయడం జరిగింది సమావేశం అనంతరం సంఘాలలో లేని 18 సంవత్సరాలల నుండి 60 సంలలోపు మహిళల గృహాలను సందర్శించి సంఘంలో చేరడం వలన కలిగే ఉపయోగాలను వివరించి (విఓఏ) బొట్టుపెట్టి సంఘాలలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీసీ స్వాగత్ రావు, విఓఏ పార్వతమ్మ, వివో అధ్యక్షురాలు సైదమ్మ, విఓ, ఓబీ, ఈసీ సభ్యులు పాల్గొన్నారు.



# సిపిఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

*తుంగతుర్తి. నవంబర్ 22. ప్రభాతవార్త*



సిపిఎం పార్టీ సూర్యాపేట జిల్లాతృతీయ మూడో మహాసభలను నవంబర్ 29, 30. డిసెంబర్ 1న జరిగే. సభలను.జయప్రదం చేయాలి అని సిపిఎం పార్టీ జిల్లా కార్య వర్గ సభ్యుడు. కొలిశెట్టి యాదగిరిరావు విజ్ఞప్తి చేశారు గురువారం తుంగతుర్తి మండలంలోని అన్నారం గ్రామంలో ఇంటింటా సిపిఎం ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ నిరంతరం ఈ జిల్లా లో ఉన్న మౌలికమైన ప్రజా సమస్యల పరిష్కారం కోసం మరియు అపరి ష్కృతంగా ఉన్న విద్య వైద్యం ఉపాధి భూమి చేతివృత్తులు రైతు కార్మిక మహిళా సమస్యలపై నిరంతరం అనేక పోరాటాలను చేపట్టింది దని లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యల పరిష్కారానికి అసంఘటిత రంగ కార్మికులు సమస్యల పరిష్కారానికి ఉపాధి హామీ పథకం అమలుకు మరియు మహిళలు ఎదుర్కొంటున్న అనేక రకాలైన సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ క్రియాశీలక పాత్ర పోషిస్తుందని అన్నారు నిరంతరం పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని అన్నారు మతం పేరుతో రాజ్యాంగ వ్యవస్థపై తీవ్రమైన దాడి చేస్తుందని అన్నారు అందుకే ఈ దేశ భద్రత కోసం సమైక్యత కోసం సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు రాష్ట్రంలో ప్రజా సమస్యలు పరిష్కరించడంలో టిఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్కు అధికారమిస్తే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు ఈ నేపథ్యంలో సిపిఎం పార్టీ మూడవ జిల్లా మహాసభలను సూర్యాపేట పట్టణంలో నవంబర్ 29న భారీ ప్రదర్శన బహిరంగ సభ ఉంటుందని 30 డిసెంబర్ 1 తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని ఈ సభలో భవిష్యత్తు ఉద్యమాలను రూపకల్పన చేసుకుని జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రణాళిక రూపొందించుకొని ఉంటుందని ఈ సభ జయప్రదం కోసం తమ వంతు సహకారాన్ని అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాసు శాఖ కార్యదర్శి పాల బిందెల జానయ్య వెంకటరత్నం బాలయ్య యాదగిరి సామీలు బిక్షం తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు అలుగునూర్ గ్రామ కమిటీ ఎన్నిక

*.నూతనకల్.. నవంబర్ 22 ప్రభాతవార్త..*



మండల పరిధిలోని అలుగునూర్ గ్రామంలో మాల మహానాడు నూతన గ్రామ కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు.గౌరవ సలహాదారులుగా పట్టేటి కుశలయ్య, వెలిశాల రవి, అధ్యక్షులు గా గోరంట్ల శ్రీను, ఉపాధ్యక్షులు పట్టేటి కొండల్, కార్యదర్శి నామ వెంకటరత్నం, కోశాధికారి పట్టేటి మహేందర్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల వెంకన్న, కార్యవర్గ సభ్యులుగా పట్టేటి లక్ష్మయ్య,పట్టేటి యాదగిరి, గోరంట్ల బాబు,చింతపల్లి వెంకటరాములు, గోరంట్ల నాగయ్య,బోయిల్ల వెంకటయ్య, పట్టేటి నాగమణి,బోయిల్ల సుగుణమ్మ,లక్ష్మీ,క్రాంతి,భద్రమ్మ లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. అనంతరం డిసెంబర్ 1న జరిగే మాల సింహగర్జన కరపత్రిక,గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కో కన్వీనర్ చింతపల్లి శేఖర్, తిరుమలగిరి మండల అధ్యక్షుడు గంట సందీప్, నాగారం మండల అధ్యక్షులు పెరుమాళ్ల జాన్ వెస్లీ, నాయకులు మద్దెల ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు భోజనంలో పురుగులు రాకుండా చూసుకోవాలి

## తాసిల్దార్ దయానంద్

*తుంగతుర్తి.నవంబర్ 22 . ప్రభాతవార్త*



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని తాసిల్దార్ దయానందం అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల. ప్రాథమిక పాఠశాల తో పాటు తెలంగాణ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా విద్యార్థుల కోసం వండిన మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. బియ్యంలో కానీ కూరగాయలలో తోపాటు ఇతర సరుకులలో పురుగులు లేకుండా చూడవలసిన బాధ్యత సంబంధిత వార్డెన్ తో పాటు వంట నిర్వాహకులపై ఉందన్నారు. భోజనములో పురుగులు వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పు అన్నారు ఆహార పదార్థాలలో పురుగులు రాకుండా చూసుకుంటూ సరుకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని అన్నారు. వంట గదిలో అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి లింగయ్య. ఎంపీడీవో శేషు కుమార్ తదితరులు పాల్గొన్నారు

# వేరుశనగలో అధిక దిగుబడి కోసం కొత్త వంగడాలు వాడాలి

*.మోతె.. నవంబర్22, ప్రభాతవార్త.*

.వేరుశనగ లో అధిక దిగుబడి కోసం కొత్త వంగడాలు వాడాలని భారతీయ వేరుశనగ పరిశోధన సంచాలయం, జూనాగడ్ ,గుజరాత్ డైరెక్టర్ డాక్టర్.ఎస్.కె బేరా అన్నారు. శుక్రవారం మండలంలోని రావిపహాడ్, సిరికొండ గ్రామాల్లో కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం, భారతీయ వేరుశనగ పరిశోధన సంచాలయం గుజరాత్ వారి సహకారంతో వేరుశనగ పంటలో అధిగ దిగుబడికి మేలైన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడానికి శిక్షణ కార్యక్రమం ను రావిపహాడ్ రైతువేదికలో నిర్వహించారు. రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకోవాలని, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు పొందడానికి యాంత్రికరణ వ్యవసాయం చేయాలని సూచించారు. అదేవిధంగా వేరుశనగ పంటలో విత్తనం ముఖ్యమైనదని మంచి నాణ్యత గల విత్తనం ఎంచుకోవాలని కొత్త రకం విత్తనాన్ని ప్రోత్సహించాలని రైతు స్థాయిలో విత్తనాన్ని విత్తనోత్పత్తి చేయాలని రైతులకి సూచించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశిస్తూ డాక్టర్ రాం రెడ్డి, వేరుశనగ పంట విస్తీర్ణం పెంచడం, ఉత్పత్తిని పెంచడం, అదేవిధంగా నూతన వంగడాలు ఐన గిరినార్ 4,5 వేరుశనగ రకాల గురించి మరియు నూతన సాంకేతికతను రైతులకు వివరించడం జరిగింది. డా++ ఎం. శంకర్ శాస్త్రవేత్త వేరుశనగ లో చీడపీడల సమస్యలకు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత డి .నరేష్, కృషీ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు, తెలిపారు.కే.వి.కే గడ్డిపల్లి శాస్త్రవేత్త ఎ .కిరణ్ యాసంగి వేరుశనగలో ఎరువుల యాజమాన్యం జిప్సం ప్రాముఖ్యత గురించి వివరించారు. తర్వాత శాస్త్రవేత్తల బృందం వివిధ రకాల వేరుశనగ పంటలను పరిశీలించి తగిన యజమాన్య పద్ధతులను రైతులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు రైతులు పి.మల్లారావు, కె. మల్సూర్, పి. వీరయ్య, డి. నగేష్ తదితరులు పాల్గొన్నారు



## సూర్యాపేట వార్త

# విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

*మద్దిరాల /నవంబర్ 22:ప్రభాత వార్త*



:విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని తాసిల్దార్ అమీన్ సింగ్ అన్నారు శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశానుసారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు వడ్డించారు ఈ సందర్భంగా మా ట్లాడుతూ మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు మెనూ ప్రకారం అందించాలని అనంతరం మండల కేంద్రంలోని మహిళా సమైక్య ధాన్యం కొనుగోలు కేంద్రం లో తేమశాతాన్ని పరిశీలించారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన సిబ్బంది ఏపిఎం మైసయ్య మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ రైతులు తదితరులు ఉన్నారు

# సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

*నూతనకల్.. నవంబర్ 22*



ప్రభాతవామండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి..సిపిఎం జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామం లో మహాసభల కరపత్రమును ఆవిష్కరించి మా సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణం సిపిఎం పార్టీ జిల్లా మహాసభలకు ఆతిథ్యం ఇచ్చిందని పేర్కొన్నారు. 29,30,1వ తేదీ లలో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. 29వ తారీఖున జరిగే గొప్ప బహిరంగ సభ కు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సామ వెంకట్ రెడ్డి,తొట్ల లింగయ్య, కూసు సైదులు,తొట్ల అచ్చయ్య, ఉప్పుల కిరణ్,ఎర్ర ఉప్పల్ రెడ్డి, ఇరుగు శ్రీను,సామ శ్యాము, కూసు ప్రవీణ్,దాసరి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మెనూ తప్పకుండా పాటించాలి

*నూతనకల్ నవంబర్ 22 ప్రభాతవార్త...*



మెనూ ప్రకారం విద్యార్థులకు అందించవలసిన పండ్లు గుడ్లు, చికెన్ ను తప్పకుండా అందించాలని సూర్యాపేట డివిజన్ ఆఫీసర్ గామయ్య అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బీసీ ఎస్సీ ఎస్టీ బాల బాలికల హాస్టల్ లను వేరువేరుగా ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడుతూ వార్డెన్లు స్థానికంగా ఉండాలని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని కోరారు విధుల పట్ల వార్డెన్లు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు

# పాఠశాల ప్రత్యేక అధికారిణి సస్పెండ్

*మోతె.. నవంబర్ 23, ప్రభాతవార్త*

..మోతె మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయం ప్రత్యేక అధికారినిగా విధులు నిర్వహిస్తున్న ధనలక్ష్మి పాఠశాల నుంచి పిడిఎస్ బియ్యం విక్రయించి అక్రమాలకు పాల్పడడంతో పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. ఈ ఘటన పై జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం విచారించిన డీఈవో మండల కస్తూర్బాగాంధీ ప్రత్యేక అధికారిని ధనలక్ష్మిని విధుల నుండి తొలగిస్తున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డాక్టర్ సాయి శోభ

*మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 22*



మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నేషనల్ వెక్టర్ బాండ్ డిసీజెస్ కంట్రోలింగ్ ప్రోగ్రాం అధికారిని డాక్టర్ సాయి శోభ శుక్రవారం సందర్శించారు ఈ సందర్భంగా ఓపి సేవలు, ఫార్మసీ సేవలు, ల్యాబ్ సేవలను పరిశీలించారు సిబ్బంది ప్రతి ఒక్కరిని అడిగి వారి వారి విధులను ఆరా తీశారు. ఆశాలు ఆరోగ్య కార్యకర్తలు సూపర్వైజర్ ల మీటింగ్ లో పాల్గొని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన నేషనల్ వెక్టార్ బాండ్ డిసీజెస్ కంట్రోలింగ్ ప్రోగ్రాం గురించి, క్షయ వ్యాధి గురించి, లెప్రసీ వ్యాధి గురించి హెచ్ఐవి గురించి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సేవల గురించి వివరించారు. డిసెంబర్ మొదటి వారంలో చేపట్టవలసిన లెప్రసీ కేసుల నిర్ధారణ ఇంటింటి సర్వే గూర్చి తెలుపుతూ డాక్టర్ విజయ్ తమ సిబ్బందిని విధుల,రికార్డుల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ శివాని, డాక్టర్ హారిక, పార్వతమ్మ, హెచ్ ఈ ఓ నరసింహ, హెల్త్ సూపర్ సుగుణ, ఆరోగ్య కార్యకర్తలు సుభాషిని, విజయ రాణి, అరుణ, సైదులు, అంజయ్య,యాకయ్య, ఫార్మాసిస్టు మమత, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్, ఎల్ డి సి సందీప్, సురేష్ జయమ్మ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 68వ జాతీయ హ్యాండ్ బాల్ పోటీలకు మోటకొండూరు పాఠశాల విద్యార్థిని ఎంపిక

*ప్రభాత వార్త నవంబర్ 22మోటకొండూర్:*

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉండాడి ప్రణవి సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో నవంబర్ 8, 9, 10 న జరిగిన రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచినందుకు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం అభినందించారు నవంబర్ 23 నుండి 30వ తేదీ వరకు మహాసముండ్ , దుర్గ్, చత్తిస్ ఘడ్ రాష్ట్రంలో జరగబోయే 68వ జాతీయ అండర్ 14హ్యాండ్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్ర జట్టుకు మోటకొండూర్ విద్యార్థిని ఉండాడి ప్రణవి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కేతిరెడ్డి రఘురాంరెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ పోటీలలో తెలంగాణ జట్టు తరఫున మంచి ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్ర జట్టు విజయం సాధించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాతి మల్లేశం, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, రాజగోపాల్, ప్రభాకరరెడ్డి, భాగ్యశ్రీ, భవాని, రాజశేఖర్, సుధారాణి, శ్రీలత, రమేష్, గంధమల్ల విశ్వరూపం బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



# సింగారం పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో

*రాజాపేట, నవంబర్ 22 ప్రభాతవార్త*



రాజాపేట మండలం సింగారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలను గురువారం జిల్లా విద్యాధికారి సత్యనారాయణ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులతో తరగతి గదులలో నేరుగా మాట్లాడారు. పాఠ్యాంశాలలో ప్రశ్నలు వేయగా పిల్లలనుంచి సమాధానాలు రావడంతో సంతోషం వ్యక్తం చేశారు. చదవడం రాయడం విషయంలో పరిశీలన చేసి విద్యార్థులను అభినందించారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన డిఈవో వచ్చే ఎస్ ఎస్ సి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించాలని స్వంత గ్రామానికి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తేవాలని కోరారు. అందుకోసం విద్యార్థులు వేకువ జామున లేచి కష్టపడి చదవాలని కోరారు. వచ్చే ఆదివారం స్కాలర్షిప్ పరీక్ష ఎంపిక కోసం ఎనిమిదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని కోరారు. మూడు ఐదవ తరగతి విద్యార్థులను నేరుగా తరగతి గదిలో మాట్లాడిన జిల్లా విద్యాధికారి పాఠాలు చదవడం అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పడం పట్ల విద్యార్థులను ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం కొనసాగడం, రుచికరంగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు. రికార్డులను తనిఖీ చేశారు పరిసరాలను పరిశీలించారు. ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు అన్నపూర్ణ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరిత, రెండు పాఠశాలల ఉపాధ్యాయ బృందం ను జిల్లా విద్యాధికారి ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలకు, విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలు, ప్రోత్సాహకాలు ఈ సందర్భంగా డీఈఓ వివరించారు.

# ప్రభుత్వ పాఠశాలు విజ్ఞాన భాండాగారాలు

## హెచ్ఎం కోటిరెడ్డి

*రాజాపేట నవంబర్ 21 ప్రభాతవార్త*



రాజాపేట మండలం కుర్రారం ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయునిగా విధుల్లో చేరిన గుజ్జ శివరాజ్ కుమారుడు ఆరవ తరగతి చదువుతున్న జి. నాగ జితేంద్ర ను తను పనిచేస్తున్న పాఠశాలలో శుక్రవారం చేర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి. కోటి రెడ్డి మాట్లాడుతూ శివరాజు విధుల్లో చేరిన మొదటి రోజే గ్రామంలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి వాళ్లతో మ మేకమయ్యారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్యను గుర్తించి పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తన కుమారుని పాఠశాలలో చేర్పించడం హర్షించదగ్గ నిర్ణయమని ఈ నిర్ణయం తో, ప్రజలలో ప్రభుత్వ పాఠశాలలపై మరింత భరోసా ఏర్పడుతుందని ఏ ప్రైవేటు పాఠశాలకు తీసిపోకుండా నాణ్యమైన ఉన్నతమైన విద్య తోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు ఉచిత దుస్తులు మంచి పోషకాలతో రుచికరమైనటువంటి భోజనము మొదలగు ఎన్నో సదుపాయాలు అన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో విజ్ఞాన భాండాగారాలని బడి ఈడు కలిగిన పిల్లలందరూ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కుర్రారం గ్రామం పరిసర ప్రాంతాల్లో కల ప్రత్యేక అవసరాలు గల పిల్లలందరూ కూడా కుర్రారం పాఠశాల లో చేరి పాఠశాలకు నూతనంగా వచ్చినటువంటి ప్రత్యేక అవసరాల ఉపాధ్యాయుడు జి శివరాజ్ సేవలను ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా కుమారుని తను పనిచేస్తున్న పాఠశాల లోనే జాయిన్ చేసినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అందరూ కూడా అభినందించడం జరిగింది. ఈ విషయం తెలిసిన ఎంఈఓ చందా రమేష్ కూడా అభినందించారు

# మాదిగ మహా గర్జన సమ్మేళనం విజయవంతం చేయాలి

*ఆలేరు నవంబర్ 22 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం మాదిగలకు చేస్తున్న కుట్రాలను వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర ఎమ్మార్పీఎస్ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నేడు నల్లగొండలో ఎన్జీ కాలేజీలో జరిగే మాదిగ మహా గర్జనను విజయవంతం చేయాలని కోరారు మాదిగల వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొట్టును అనుసరించి రిజర్వేషన్ మంజూరు చేయాలని అన్నారు రిజర్వేషన్లను అమలు చేసే బాధ్యత సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్నాను అని చెప్పడం వాటిని వెంటనే అమలు చేయాలని కోరారు. రాంప్రసాద్, మాజీ సర్పంచ్ మోత్కూర్ ఐలయ్య, జిల్లా నాయకులు సంగి స్వామి, బైరపాక నాగరాజు,గ్యార ఎల్లయ్య, కేశవులు, సోమయ్య, సుధాకర్, నరేష్, సూర్యం, సుధాకర్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు






# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

*తుర్కపల్లి ,నవంబర్ 22 ప్రభాతవార్త*



మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు బొత్త రాములు అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో ప్రభుత్వం నుంచి వచ్చిన చేప పిల్లలను చెరువులోకి వదిలారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గౌటె లక్ష్మణ్, ఫిష్ డెవలప్మెంట్ వైస్ రమణ బోయిన నాగేష్, ముదిరాజ్ సంఘం గ్రామ అధ్యక్షుడు రమణబోయిన వెంకటేష్, నాయకులు ఉప్పరి బాలయ్య, డాక్టర్ శ్రీకాంత్ ,భాస్కర్, ఎల్లయ్య, వెంకటేశం పాల్గొన్నారు

# రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలకు మర్యాల విద్యార్థి

*బొమ్మలరామారం నవంబర్ 22 ప్రభాతవార్త :*



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం లో ఈనెల 07 న నిర్వహించిన ఉమ్మడి నల్లగొండ (మూడు జిల్లా ల నల్లగొండ, సూర్యాపేట మరియు యాదాద్రి భువనగిరి )స్థాయి పాఠశాలల క్రీడల లో భాగంగా 14 సంవత్సరాల లోపు బాలుర ఖో ఖో పోటీల్లో మండలంలోని మర్యాల గ్రామీనికి చెందిన విద్యార్థి కి ప్రథమ స్థానం సాధించారు మర్యాల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి లి. నరేష్ ఈనెల 23, 24మరియు 25 న భారత్ స్కౌట్ అండ్ గైడ్ హై స్కూల్ దోమలగూడ హైదరాబాద్ లో నిర్వహించే 68 వ రాష్ట్ర స్థాయి అండర్ 14 బాలుర ఖోఖో పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పగిడిపల్లి నిర్మలాజ్యోతి శుక్రవారం నాడు విలేకర్లు తో తెలిపారు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని బొమ్మలరామారం మండల విద్యాధికారి రోజరాని పాఠశాల తితిశిది సభ్యులు, మర్యాల గ్రామ నాయకులు పాఠశాల ఉపాధ్యాయలు శ్రీకాంత్, స్వరూప రాణి, సిద్దులు, రాజు, ముఖిద్, రవీశ్వర్, సుజాత, శ్రీధర్, నాగజ్యోతి, శ్రీదేవి, గోపాల్, సుష్మ, భవాని మరియు విద్యార్థుల తల్లిదండ్రులకు విద్యార్థి కి అభినందనలు తెలిపారు...

# సిపిఎం జిల్లా బహిరంగ సభను విజయవంతం చేయాలి

*తుర్కపల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త*

డిసెంబర్ 15న చౌటుప్పల్లో జరిగే సిపిఎం జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామంలో ఇంటింటికి సిపిఎం పార్టీ కరపత్రాలను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలని, గంధ మల్ల ప్రాజెక్టు పనులు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ ,మండల నాయకులు కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహ ,తలారి మాతయ్య, తూటి వెంకటేశం పాల్గొన్నారు



# ఎక్సైజ్‌శాఖ అధ్వర్యంలో తనిఖీలు...బెల్లం పటిక స్వాధీనం

## మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 21 (ప్రభాతవార్త)

నాటుసారా తయారీకి తరలిస్తున్న 944క్వింటాళ్ల నల్లబెల్లం, 120 కిలోల పటికను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ ఎక్సైజ్ సిఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం మాడ్గుపల్లి మండలకేంద్రంలోని లోటోగేట్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఇర్కిగూడెం గ్రామానికి చెందిన దేగల రమేష్, లోట్లపల్లి మహేష్‌లు ఇద్దరు మినీట్రాలీవాహనంలో 944క్వింటాళ్ల నల్లబెల్లం, 120కలోల పటిక తరలిస్తున్నట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేసినట్లు సిఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐలు ఫర్వీన్, వై.లావ ణ్య,రాఘవేంద్రగౌడ్ ,సిబ్బంది లతీఫ్, బి.నరేష్, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుదావరం తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేత ఉద్యమ పోస్టర్ ఆవిష్కరణ

నేరేడుచర్ల నవంబర్22(ప్రభాతవార్త)..

ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడి అరికట్టాలని డిమాండ్ చేస్తూ పి ఓ డబ్ల్యు, పి వై ఎల్ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర ఉద్యమపోస్టర్ ను గురువారం నేరేడుచర్ల లో ఆవిష్కరించారు, పి వై ఎల్ జిల్లా నాయకుడు వాసా కరుణాకర్, పి ఓ డబ్ల్యు డివిజన్ కన్వీనర్ చందన లక్ష్మి లు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి, ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీని అరికట్టాలని నియోజకవర్గాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను వెంటనే సిబ్బందిని పెంచుతూ ప్రైవేటు ఆసుపత్రిలో వివిధ రకాల దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో



ఉబ్బపల్లి సైదులు షేక్ రజాక్, మాతాంగి విజయ్, పిడిఎస్ యు సభ్యులు రెడ్డిపల్లి విజయకుమార్, పి ఓ డబ్ల్యు ఉపాధ్యక్షురాలు సయ్యద్ రేష్మ, ప్రధాన కార్యదర్శి పావని శ్యామల, పి ఓ డబ్ల్యు మండల అధ్యక్షులు పాశాల మరియమ్మ, సత్తెమ్మ ఫాతిమా కిష్టమ్మ దుర్గమ్మ సుజాత కమలమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న ఎంపీ ఓ హరి సింగ్‌మధ్యాహ్న భోజన తనిఖీ

నేరేడుచర్ల నవంబర్ 22 (ప్రభాతవార్త)

నేరేడుచర్ల మండలం దిర్శించర్ల లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు మధ్యాహ్న భోజన మెనూ, బియ్యాన్ని నేరేడుచర్ల ఎంపిఓ బి హరి సింగ్ తనిఖీ చేశారు, పాఠశాలలకు సరఫరా అయిన బియ్యాన్ని, విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని, మెనూ ని తనిఖీ చేసి సంతృప్తిగా ఉందని వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జి శ్రీదేవి, పి



ఆర్ టి యు మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి, గ్రామ కార్యదర్శి రమా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## హైదరాబాద్ లో డిసెంబర్ 1న జరిగే మాల సింహ గర్జన సభ విజయవంతం చేయాలి

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 22.

హుజూర్ నగర్ లోని టౌన్ హాల్ లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గుపాటి బాబురావు అధ్యక్షతన వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరించి అనంతరం వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్ దగ్గు బాటి బాబురావు మాట్లాడుతూ డిసెంబర్1 న హైదరాబాద్ లో జరిగే మాలల సింహ గర్జన సభను విజయ వంతం చేయాలని మాలల ఆత్మ గౌరవం కోసం తమ ఉనికి కోసం పోరాడాల్సిన సమయం వచ్చిందని అందరూ ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. రాజకీయ పార్టీలు స్వలాభం కోసం వర్గీకరణ చేసే ప్రయత్నం చేస్తే ఊరుకోమని హెచ్చ రించారు.మాలల సంక్షేమం కోరుతూ హైదరాబాదులో జరు గుతున్న బహిరంగ సభలో ప్రతి ఒక్కరు



పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈకార్యక్రమం లో, మాల సంఘం నాయకులు ఇట్టి మల్ల బెంజిమెన్, గొట్టిముక్కల రాములు, కోల పూడి దయాకర్,ఇట్టి మల్ల శీను, సప్పిడి సావిత్రి,దాసరి పున్న య్య, కుడితేటి ఇర్మియా , మామి డి ఇమ్మానియేల్, కోల పూడి ఏసురత్నం, సప్పిడి సైదులు, పాలడుగు రాజు, బొప్పన రాజు,బండి భాస్కర్, బొల్లెద్దు అరుణ్, పాశం నరసింహారావు, గొబ్బి రాము,ఇట్టి మల్ల వినోదు, మాడుగుల దశరథ్,కామల్ల రాజా, కోలపూడి ప్రవీణ్ కోల పూడి రవి,రమేష్, కుడి తెట్టి జగన్, కుడితెట్టి కళ్యాణ్ కోలపూడి కరుణాకర్, ఈసం రాములు, పాల్గొనడం జరిగింది

## శివాలయంలో మహిళా భక్తులచే లక్ష కుంకుమార్చన పూజలు

హుజూర్ నగర్ టౌన్, ప్రభాతవార్త, నవంబర్ 22

హుజూర్ నగర్ పట్టణంలోని పార్వతి సమేత భీమలింగేశ్వర ఆలయంలో కార్తీకమాసం శుక్రవారం పార్వతీదేవి అమ్మవారికి మహిళా భక్తులచే లక్ష కుంకుమార్చన పూజలు ఘనంగా జరిగాయి. మహిళా భక్తులు కుంకుమను పట్టణ పురవీధులలో ఊరేగింపు చేసి అనంతరం అర్చకుల చేత లక్ష కుంకుమ పూజలు నిర్వహించారు . అలాగే ఉదయం మహా శివునికి మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, అమ్మవారు పార్వతి దేవికి అభిషేకాలు, నవగ్రహ, గణపతి, రుద్రహోమములు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మహిళా భక్తుల చేత సాయంత్రం లలిత,శివ సహస్రనామములు, స్తోత్ర పారాయణములు, మంత్రపుష్ప నీరాజనములు, అన్న ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు. పూజల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ నిర్వహణ అధికారి,కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కార్యక్రమంలో ఆలయ నిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, తంగేళ్ల పుల్లా చారి, రమణాచారి దంపతులు,కీతా మల్లికార్జున్, కంచర్ల అరవింద రెడ్డి, చిన్నం సురేష్, పునుగుపాటి అశోక్, కంచర్ల శ్రీనివాసరెడ్డి వంకాయల పద్మావతి, సరిత, వెన్న పద్మ, ఆలయ అర్చకులు రెంటాల రవి శర్మ సుబ్రహ్మణ్య శర్మ, అర్చక బృందం భక్తులు పాల్గొన్నారు






## వేణుగోపాల సీతారామచంద్రస్వామి ఆలయంలో అంగ రంగ వైభవంగా లక్ష తులసి పూజ

హుజూర్ నగర్ టౌన్, నవంబర్ 22

అతి ప్రాచీన పురాతనమైన హుజూర్ నగర్ పట్టణం లోని కాకతీయుల కాలం నాటిరావ ాలయంలో కార్తీకమాసం లక్ష తులసి పూజ అంగరంగ వైభవంగా జరిగింది. ప్రాతః కా లార్చన తో పూజకు వ ముందుగా లక్ష తులసిని పట్టణ పురవీధుల గుండా మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు శ్రీ వేణుగోపాలస్వామిని,గోదాదేవి మూల మూర్తులకు పంచామృతాలతో, పంచ సూక్తులతో అభిషేకం కార్యక్రమం ని ర్వహించారు. పట్టు వస్త్రాలతో పాటు పూలు, తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించి మండపంలో భద్ర పీఠంపై వేంచేసి అర్చక స్వాములు లక్ష తులసి అర్చన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో భాగంగా ముందుగా దేవదాయ శాఖ తరపున ఆయనకు ఆలయ నిర్వహణ కమిటీ సాంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి శేష వస్త్రం తో పాటు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి, అర్చకులు స్థానాచార్యులు భక్తులు పాల్గొన్నారు



## మధ్యాహ్న భోజనం పరిశీలన

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్22, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకం పంపిణీలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఇంచార్జీ ఎంపీడీవో లావణ్య సూచించారు.శుక్రవారం మండలంలోని బూరుగడ్డ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేశారు విద్యార్థుల హాజరు రిజిస్టర్ , బియ్యం నిలవలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జీ ఎంపీడీవో మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు వంట వండే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు . ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు . కార్యక్రమంలో కార్యదర్శి గిరిజకుమారి , హెచ్ ఏం లు నలబోలు శ్రీనివాసరెడ్డి , సారెడ్డి పద్మ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గో పూజ కార్యక్రమం

హుజూర్‌నగర్ రూరల్, నవంబర్22, ప్రభాతవార్త:

మండల పరిధి లోని బూరుగడ్డ గ్రామంలో ని శ్రీ శాల్మలీ కంద గోదా సమేత ఆదివరాహ లక్ష్మీనృసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రము లో శుక్రవారం గోపూజ కార్యక్రమం నిర్వహించారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతారాధన చేసిన ఫలం లభిస్తుందని ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు తెలిపారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. గోపూజ కు సహకరించిన భక్తులు కీసర దేవేంద్ర చారి దంపతులు, జనిగల శ్రీనివాస్ గౌడ్ , కత్తెరసాల సతీష్ , మొరిశెట్టి ఉపేందర్ రావు, జూలకంటి ఉపేందర్ , మంచాల శ్రీధర్ దంపతులకు ఆలయపాలక వర్గం కృతజ్ఞతలు తెలిపారు . ఈ పూజా కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు , పూజారులు మధుసూదనాచార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, వినయ్, చంద్, అనసూర్యమ్మ, నాగమణి, బాల అన్నపూర్ణ, పద్మ, విజయలక్ష్మి, సునీత, శైలజ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వాగ్దానాలను విస్మరించి విజయోత్సవ వేడుకలను జరుపుకోవడం సరికాదు

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు, రైతులకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేని కాంగ్రెస్ సర్కార్ నేడు సంబురాలను నిర్వహించుకోవడం హేయమైన చర్య అని బిజెపి సీనియర్ నాయకులు దూడల భిక్షం ఆరోపించారు. శుక్రవారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఆరు గా ్యరంటీలను అమలు చేస్తామని, 66 వాగ్దానాలను చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత నేటి వరకు రైతులకు బీమా, రైతు బంధు పథకాలను అమలు చయడంలో విఫలమైందన్నారు. మహిళలకు రూ.2500 చేయూత పథకాన్ని అందిస్తామన్నారు. నిరుద్యోగులకు రూ.3 వేల నిరుద్యోగ భృతి, ఇలా అనేక వాగ్దానాలను చేసి నేడు విస్మరించడంతో పాటు విజయోత్సవ వేడుకలను జరుపుకోవడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయని పక్షంలో



డిసెంబర్ మొదటి వారంలో ప్రజలను సంఘటితం చేసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, కె.అశోక్, ఊడుగు యాదయ్య, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు వంశీ తదితరులున్నారు.

# చేప పిల్లల పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



యాదాద్రి భువనగిరి జిల్లాలోని మత్స్య కార్మికులకు 2024-25 సం.రానికి గాను ఉచిత చేప పిల్లల పంపిణీ వెంటనే పూర్తి చేయాలని కోరుతూ జిల్లా మత్స్య శాఖ సహకార సంఘాల చైర్మన్ పాశం సంజయ్‌బాబు ఆధ్వర్యంలో సహకార సంఘాల ప్రతినిధులు శుక్రవారం జిల్లా కలెక్టర్ పురుషోత్తంరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డిలకు వేర్వేరుగా కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 1.50 కోట్ల చేప పిల్లలకు గాను 57 లక్షలు 80-100ఎంఎం సైజు కలిగిన చేప పిల్లలు, 13 లక్షలకు 35-40ఎంఎం సైజు చేప పిల్లలు మాత్రమే ఖరారు చేయడం జరిగిందన్నారు. మిగతా 87 లక్షల 35-40 ఎంఎం సైజు చేప పిల్లలకు కమీషనర్ కార్యాలయం నుంచి ఇప్పటి వరకు కేటాయింపులు జరుగలేదన్నారు. వెంటనే ప్రత్యే ్యక చొరవ తీసుకుని పూర్తి స్థాయిలో చేప పిల్లల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎ.విరశంకర్, సురేష్ కుమార్, విజయ్‌కుమార్, శ్రీశైలం, స్వామి, రాములు తదితరులున్నారు.

# శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలను విజయవంతం పట్ల హర్షం

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మున్సిపాలిటీలో ఇటీవల నిర్వహించిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలను విజయవంతంలో తమవంతు సహాయ సహకారాలు అందించిన చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి, ఎస్ఐ యాదగిరిలను ఉత్సవ కమిటీ ప్రతినిధులు వేర్వేరుగా కలిసి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంల్లో గౌడ సంఘం అధ్యక్షులు చింతకింది అంజయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్; బొడిగె బాలక్రిష్ణ, ఊడుగు శ్రీనివాస్, మునుకుంట్ల సత్యనారాయణ, ఉప్పాగుల రమేష్, ఊడుగు మల్లేశం, తోర్పునూరి వెంకటేశం, చెవ్వగోని వెంకటేశం, బత్తుల లక్ష్మయ్య, వర్కాల రవి, ఊడుగు ఇస్తారి, తోర్పునూరి శ్రీనివాస్, పాలకుర్ల స్వామిగౌడ్, రాజపేట అశోక్ తదితరులున్నారు.

## మాలల సింహ గర్జనకు లక్షలాదిగా తరలి రావాలి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 22 ప్రభాతవార్త*



హైద్రాబాద్‌లోని పేరెడ్ గ్రౌండ్స్‌లో డిసెంబర్ 1న నిర్వహించే మాలల సింహ గర్జనకు మాలలు లక్షలాదిగా తరలి రావాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మునుగోడు నియోజవర్గ సమన్వయకర్త మహేశ్వరం కృష్ణయ్య అన్నారు. నారాయణపురంలోని అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కట్ట గాలిబ్ అధ్యక్షతన హలో మాల.. ఛలో హైద్రాబాద్ సింహ గర్జన వాల్ పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాలలంగా ఐక ్యతగా, సంగటితమై కలిసికట్టుగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు మాలలకు తీవ్ర అన్యాయం చేసే దిశగా నిర్ణయాలు తీసుకోవడం చాలా బాదాకరమన్నారు. డిసెంబర్ 1న నిర్వహించే సింహ గర్జనకు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్లెం రామస్వామి, గుండమల్ల మల్లేశం, మహేశ్వరం స్వామి, గుండమల్ల బాలక్రిష్ణ, గుండమల్ల రమేష్, మందుగుల శ్రీనివాస్, ఈసం శ్రీనివాస్, కట్ట నర్సింగ్‌రావు, గుండమల్ల బలరాం, సరిపెల్లి సత్యనారాయణ, గుండమల్ల లింగస్వామి, కట్ట బౌరేష్, ఎం.గాలయ్య, చల్ల శ్రీనివాస్, జి.కిరణ్, ఎస్.శ్రీకాంత్, ఎం.కిరణ్, జి.హరీష్, జి.నాగరాజు, సత్యం తదితరులున్నారు.

# ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం అందజేత

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 7వ వార్డుకు చెందిన ఏనుగు అనితా మల్లారెడ్డి కుమార్తె ఉన్నత చదువుల కోసం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సమకూర్చిన రూ.50 వేల నగదును మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు చేతుల మీదుగా శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు, బొడిగె బాలక్రిష్ణగౌడ్, గోపగోని లక్ష్మణ్ తదితరులున్నారు.



# నారాయణపురంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకరావాలి

*సంస్థాన్‌నారాయణపురం, నవంబర్ 22 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురంలో టిడిపికి పూర్వ వైభవం తీసుకరావాలని టిడిపి నియోజవకర్గ ఇంచార్జీ బడుగు లక్ష్మయ్య అన్నారు. శుక్రవారం నారాయణపురంలో టిడిపి మండల అధ్యక్షులు అవ్వారి సుబ్బారావు ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యులు శ్రీపతి రాంరెడ్డి, రాష్ట్ర నాయకులు కొలను వేణుగోపాల్‌రెడ్డి, టిడిపి మండల మాజీ అధ్యక్షులు కుందారపు యాదయ్య, ఉప్పల కృష్ణ, దుబ్బాక స్వామి, బొడ్డుపల్లి అంజయ్య, డా॥వెంకటేశం, నేల అంజయ్య, నర్సింహా, వావిళ్ల సత్తయ్య, ఎడం రవీంద్ర, హనుమంతుతో పాటు వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులు తదితరులున్నారు.






# ఎస్.లింగోటం ఉన్నత పాఠశాలలో దివీస్ ఉచిత వైద్య శిబిరం

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామంలోని జెడ్పీ ఉన్నత, ప్రాథమిక పాఠ శాలల్లో దివీస్ యాజమాన్యం శుక్రవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డా॥జయంత్ ఆధ్వర్యంలో నిర ్వహించగా వైద్యులు పాఠశాలలోని విద్యార్ధినీ, విద్యార్థులకు వైద్య సేవలు అందించి ఉచితంగా సమకూర్చిన మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, కె.ఉమ, ఉపాధ్యాయులు షరీఫ్, వైద్య సిబ్బంది, దివీస్ అధికారులు ఎస్.సాయికృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులున్నారు.

## మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*

నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 23న నిర్వహించతలపెట్టిన మాదిగల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అంబేద్కర్ ట్రస్టు చైర్మన్ బోయ రామచంద్రం పిలుపునిచ్చారు. శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించతలపెట్టిన సభకు అధిక సంఖ్యలో స్వచ్చందంగా మాదిగలు తరలి రావాలన్నారు. లింగస్వామి, బోయ దేవేందర్, వెంకటేశం మహాజన్, గంగరాములు, ఆరుట్ల లింగస్వామి, బోయ గణేష్, రవి, సుక్క అర్జున్, కృష్ణ, ఊదరి నరసింహ, గ్యార సుధాకర్ తదితరులున్నారు.

## అయ్యప్ప మాలాదారణ భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన కార్య్ర కమంలో భాగంగా శుక్రవారం బోరెం రాజశేఖర్‌రెడ్డి-రమ్యల దంతపతులు కుమారుడు సాత్విక్‌రెడ్డి, రిత్విక్‌రెడ్డి, గోశిక బాలరాజు-సరితాదేవిల దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి గురుస్వామి, ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, ఉప్పు ఆంజనేయులు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, సుక్క సుదర్శన్, తిరందాసు జగన్నాధం, బొడ్డు రాజేందర్‌రెడ్డి, రాజశేఖర్, వెంకటస్వామి, కేతరాజు మహేష్, శ్రీను, నరసింహస్వామి తదితరులున్నారు.

## అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో మెగా వైద్య శిబిరం

*చౌటుప్పల్, నవంబర్ 22 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని అమ్మా..నాన్న అనాధ ఆశ్రమంలో తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ అధికారి డా॥కాటం రాజు ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనాధలకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు గట్టు శంకర్, డా॥ శివకుమార్, సౌజన్య, సూపర్‌వైజర్ సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, పి.ప్రవీణ్‌కుమార్, ఫార్మసిస్టు శ్రీనివాస్, ఆశాలు పద్మ, కళావతి, ఆశ్రమ సిబ్బంది తదితరులున్నారు.

## బ్యాంకుల్లో భద్రత ప్రమాణాలు పాటించాలి

**తరిగొప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :**



బ్యాంకుల్లో సెక్యూరిటీ తప్పకుండా ఏర్పాటు చేసుకుని భద్రత ప్రమాణాలు పాటించాలని ఏసీపీ పార్థసారథి బ్యాంకుల అధికారులకు సూచించారు. శుక్రవారం మండలకేంద్రంలో ఏపీజీవీబీ, డీసీసీ, ముత్తూట్ బ్యాంకులను ఏసీపీ సందర్శించారు. బ్యాంకుల సేఫ్, సెక్యూరిటీపై బ్యాంక్ మేనేజర్లను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బ్యాంకుల్లో సీసీ కెమెరాలు పెట్టుకొని ప్రతీరోజు మానిటరింగ్ చేయాలని, సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అలారం సిస్టమ్ పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులలో ఏదైనా సంఘటన జరిగితే కేసుల పరిశోధనలో బ్యాంకు అధికారులు సహకరించాలని సూచించారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం డబ్బులు కాపడడానికి సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు బ్యాంక్ ఇన్‌సైడ్, ఔట్‌సైడ్ మెయిన్‌రోడ్డుపై కూడా ఏర్పాటు చేస్తే ఏదైనా సంఘటన జరిగితే నేరస్తులను పట్టుకోవడానికి ఉపయోగపడుతాయని తెలిపారు. బ్యాంకు మేనేజర్లు సంబంధిత పోలీసు అధికారుల సెల్‌నంబర్లు అందుబాటులో ఉంచుకోవాలని ఏదైన సంఘటన జరిగితే త్వరగా సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ కాసర్ల రాజయ్య, బాలాజీ బ్యాంకుల మేనేజర్లు సత్యనారాయణ, వెన్నెల, తిరుపతి బ్యాంకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల సమావేశం

**తరిగొప్పుల, నవంబరు 22 ప్రభాతవార్త :**



బీజేపీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసన అధ్యక్షతన పార్టీ సమావేశం మండలకేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి సొదరమేష్ పాల్గొని మాట్లాడుతూ బీజేపీ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వాలు కలిగి ఉందని, తెలంగాణలోరాబోయే రోజుల్లో అధికారం చేపడుతుందని, దీనికి కార్యకర్తలు ప్రతీ ఒక్కరు సైనికుడిలా పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పథకాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పబ్బోజు రామ్ బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు కొన్నెరాజు, బూత్ అధ్యక్షులు బెల్లం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక మానసిక ఆరోగ్యం



**కేయూ ఎడ్యుకేషన్, నవంబరు 22 ప్రభాతవార్త :**

క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం అని కేయూ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ క్రీడా ప్రాంగణంలో శుక్రవారం నుంచి నిర్వహించిన కేయూ ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తూ క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. విశ్వవిద్యాలయ క్రీడాకారులు తమలో క్రీడాస్ఫూర్తిని కొనసాగిస్తూ జాతీయ స్థాయి పోటీలలో ముందుస్థానాల్లో ఉండాలని కోరారు. శుక్రవారం జరిగిన టోర్నమెంట్‌ను వైస్ ఛాన్సలర్ టాస్ వేసి ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కాలేజీ వాగ్దేవి ఫార్మసీ కాలేజీ క్రీడాకారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఆచార్య వై.వెంకయ్య, వాగ్దేవి కాలేజీ ప్రిన్సిపాల్ డా.అమరవాది శేషాచలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం.

**మఠంపల్లి. నవంబర్22 ప్రభాతవార్త:**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీ రాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం ను అర్చకులు శుక్రవారంశాస్త్రోక్తంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు ,అర్చనలు నిర్వహించారు . స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్ ,ఆలయ కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు పద్మనాభచార్యులు, రామాచార్యులు, లక్ష్మీనరసింహమూర్తి, బద్రి నారాయణ చార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలికి నివాళులు అర్పించిన వేముల పుష్ప

**నార్కట్‌పల్లి, నవంబర్ 22 ప్రభాతవార్త**



మండలంలోని యడవెల్లి గ్రామానికి చెందిన పాశం లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందిన విషం తెలుసుకున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.శుక్రవారం లక్ష్మమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

## దరఖాస్తులు చేసుకోవాలి

**నడిగూడెం, నవంబర్ 22, ప్రభాతవార్త.**

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలలో డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ కోర్సులకు విద్యాశాఖ అధికారులు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. డ్రాయింగ్ లోయర్ గ్రేడ్ లో పరీక్ష ఫీజు వంద రూపాయలు, డ్రాయింగ్ అయ్యర్ గ్రేడ్ పరీక్ష ఫీజు 150 రూపాయలు, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్ లో 150 రూపాయలు, టైలరింగ్ ఎంబ్రాయిడరీ అయ్యర్ గ్రేడులో 200 రూపాయలు చెల్లించాలని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. డిసెంబర్ 3 వరకు దరఖాస్తులను అందజేయాలని కోరారు. అభ్యర్థులు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసి సర్టిఫికెట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. 50 రూపాయలు అదనం ఫీజుతో డిసెంబర్ 10 వరకు, 75 రూపాయలు అదనపు ఫీజు తో డిసెంబర్ 17 వరకు చెల్లించ వచ్చన్నారు. లోయర్ గ్రేడ్ పరీక్షకు ఏడవ తరగతి ఉత్తీర్ణులైన వారు, హయ్యర్ గ్రేడ్ పరీక్షకు లోయర్ గ్రేడ్ టెక్నికల్ పరీక్షలు ఉత్తీర్ణులైన వారు అర్హులు అన్నారు.ఈఅవకాశాన్నిఅభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## దేశ ప్రతిష్టను కాపాడాలి

**- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు**

**జనగామటౌన్, నవంబరు 22 ప్రభాతవార్త :**

ప్రపంచ దేశాలలో భారతదేశ ప్రతిష్టను దిగజార్చిన దేశ ప్రధాని మోడీ అత్యంత సన్నిహితుడు ఆదానిపై అమెరికాలో క్రిమినల్ కేసు నమోదు చేయడం దేశ ప్రతిష్టకు భంగం వాటిల్లిందని, తక్షణమే ఆదానీని అరెస్టుచేసి దేశ ప్రతిష్టను మోడీ కాపాడాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామ పట్టణంలోని గబ్బెట గోపాల్‌రెడ్డి భవన్‌లో రావుల సదానందం అధ్యక్షతన జరిగిన సీపీఐ జనగామ జిల్లా సమితి సమావేశంలో శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేవ ప్రధాని మోడీ అత్యంత సన్నిహితుడు దేశసంపదను కొల్లగొట్టిన ఆదాని గురించి పట్టించుకోని మన ప్రధానమంత్రి చర్యల వల్లనే ఇటువంటి నేరాలకు పాల్పడడం జరుగుతుందన్నారు. దేశ ప్రధానికి ఏమాత్రం దేశం మీద గౌరవం ఉన్నా తక్షణమే ఆదానీని అరెస్టుచేసి తన నిజాయితీని నిరూపించుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున సీపీఐ ఆందోళన కార్యక్రమాలు చేపడుతుందన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే సిహెచ్.రాజారెడ్డి, పాతూరి సుగుణమ్మ, ఆదిసాయన్న, ఆకుల శ్రీనివాస్, సొప్పరి సోమయ్య,, యాదగిరి, ప్రశాంత్, కనకయ్య, రాజు, అరుణ, మధు పాల్గొన్నారు.

## గోర్ మలావో విజయవంతం చేయాలి

**తుర్కపల్లి ,నవంబర్ 22 ప్రభాతవార్త**



గోర్ మలావో విజయవంతం చేయాలని లంబడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 24,25 సంగారెడ్డి జిల్లాలోని గుడి తండా దగ్గర వసలవడి గ్రామంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయిలో జరిగే గోర్ మలావో విజయవంతం చేయాలని కోరారు. సంగారెడ్డి జిల్లాలో జరిగే గోర్ మలావోకి దేశంలోని నలుమూలల నుండి బంజారా ప్రజలు అధిక సంఖ్యలో హాజరవుతున్నారని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రవి నాయక్, జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్ ,నరేష్ నాయక్ పాల్గొన్నారు

## సిపిఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

**ఆలేరు, నవంబర్ 22 ప్రభాతవార్త**



డిసెంబర్ 15 16 17 తేదీల్లో సిపిఎం జిల్లా మహాసభలను చౌటుప్పల్ పట్టణంలో నిర్వహిస్తున్నట్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఎక్బాల్ అన్నారు వారం ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో మొరిగాడి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నిరంతరం ప్రజల ప్రక్షాళన నిలబడి పోరాటాలు నిర్వహించేది ఎర్రజెండా నేనని అన్నారు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పాలకుల దృష్టికి తీసుకురావడానికి కమ్యూనిస్టులు నిరంతరం ముందుంటున్నారని అన్నారు ప్రజా సమస్యలను తెలుసుకోవడం కోసం నిరంతరం ప్రజలతో మమేకమై సిపిఎం పార్టీ ఇంటింటికి సిపిఎం కార్యక్రమం నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘనగాని మల్లేశం, వద్దే మాను బాలరాజు, బొప్పిడి యాదగిరి, జి శాంత ,భువనగిరి గణేష్, చెన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుంది

**యాదగిరిగుట్ట, నవంబర్ 22 ప్రభాతవార్త**



మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట మండలం మల్లాపురం, వంగపల్లి, కాచారం, సాదు వెల్లి గ్రామాల్లో ఉన్నటువంటి చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్య కార్మికుల జీవనోపాధి కోసం చెరువుల్లో చేప పిల్లలను వేసి జీవనోపాధి చూపించడం కోసం ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న అన్ని చెరువుల్లో వేసి ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకలి సుధా హేమేందర్ గౌడ్ ,మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గుర్రం యాదిరెడ్డి వర్ధంతి

**మోటకొండూర్ ప్రభాతవార్త నవంబర్ 22మోటకొండూర్ :**



మండల కేంద్రంలో గుర్రం రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోనగాని సత్యనారాయణ పలు వురు సిపిఐ నాయకులతో కలిసి శుక్రవారం గుర్రం యాదిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి గాదె గాని మాణిక్యం, సహాయ కార్యదర్శి ఆలేటి బాలరాజు, సీనియర్ నాయకులు బీరకాయల మల్లేష్, జీలకపల్లి గణేష్, బీరకాయల మధు, మారబోయిన దేవరాజు, మారబోయిన బాల నర్సయ్య, మల్లేష్, నాయకులు పాల్గొన్నారు

# పంటల నమోదు తప్పుల తడక

## మార్కెట్లో పంట అమ్ముకోలేక దళారులను ఆశ్రయిస్తున్న రైతులు వ్యవసాయ అధికారుల తీరుపై రైతుల ఆగ్రహం.

*మోత్కూర్ నవంబర్ 22 ప్రభాతవార్త.*

మోత్కూర్ మండలం మున్సిపాలిటీ కేంద్రాల్లో రైతులు పండించిన పంట నమోదు వ్యవసాయ అధికారులు సరిగా నిర్వహించకపోవడంతో రైతులు పండించిన వరి పత్తి పంటను మార్కెట్లో అమ్ముకోలేక దళారులకు అమ్ముకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు పండిన వరి పంట పత్తి మార్కెట్లోకి తీసుకొని వెళ్లి అమ్ముకోవాలనుకుంటే ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ జిరాక్స్ అడుగుతున్నారు రైతులు ఆధార్ కార్డు నమోదు ఆన్లైన్లో మీ పంట నమోదు లేదని చెప్పడం తో రైతులు వ్యవసాయ అధికారులను సంప్రదిస్తే మీ సర్వే నెంబర్ సరిగా లేదని పంట నమోదు అప్పుడు మీరు అందుబాటులో లేరని పక్క రైతులు మీరు పంట వేయలేదని చెప్పినారని అన్ని తప్పుడు సంకేతాలిస్తున్నారు పంట నమోదుకు ఇప్పుడు ఏమీ చేయలేమని చేతులెత్తేసిన వ్యవసాయ అధికారులు కనీసం కౌలు రైతు కార్డు పైన పంటను అమ్ముకుందామనుకుంటే జిల్లా కలెక్టర్ దానికి అనుమతి ఇవ్వడం లేదని వ్యవసాయ అధికారులు చెప్పడంతో దిక్కుతోచని స్థితిలో రైతులు వెనుతిరిగి దళారులకు వరి పంటను కల్లాల వద్దనే పత్తి పంటను అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారు ఒకపక్క రైతుబంధు రాక మరో దిక్కు పండించిన పంటను కూడా మార్కెట్లో అమ్ముకోలేక సరియైన గిట్టుబాటు ధర లభించక రైతుల బాధలు వర్ణనాతీతం రైతుల అమ్ముకుందామనుకుంటే ప్రభుత్వం ఎన్ని కొరివి లు పెట్టడం ఎంతవరకు సమంజసం అని రైతులు వాపోతున్నారు దళారులు కొన్న వరి పత్తి పంటలను మార్కెట్లోకి తీసుకెళ్తే వారి వద్ద నుండి ఎలాంటి ఆక్షన్ లేకుండా ఒకే రైతుపై అనుమతి తీసుకొని అమ్ముకుంటున్నారని రైతులు ఆరోపిస్తున్నారు పాస్ పుస్తకాలలో నాలుగు సర్వే నెంబర్లలో రైతులకు భూమి ఉండగా మొక్కుబడిగా ఏదో ఒక సర్వే నెంబర్ ని వేసి క్వింటాలో 10 కింటాలు అమ్ముకునే విధంగా పంట నమోదు చేసి రైతులను తీవ్రంగా మోసం చేసినారని వ్యవసాయ అధికారుల తీరుపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు జామ చెట్ల గ్రామంలో రమేష్ అనే రైతు రెండెకరాల 26 గుంటల్లో పత్తి చేనివేస్తే కేవలం 20 గుంటలేని అమలు చేశాడని ఆ రైతు ఆరోపిస్తున్నాడు పంట నమోదు కాకపోవడానికి వ్యవసాయ అధికారులపై పని ఒత్తిడి భారం ఎక్కువగా ఉండటం వల్ల సరిగా నమోదు చేయలేదని చెప్పడం హాస్యాస్పదం ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి పంట నమోదు కాని రైతులకు కౌలు కార్డులను ఇచ్చిన వరి పత్తి పంటలను అమ్ముకునే విధంగా రైతులకు సహాయ పడాలని రైతులు కోరుతున్నారు కనీసం పంట నమోదు విషయంలో జరిగిన తప్పులను గ్రహించి రైతులకు అమ్ముకునే విధంగా వెసులుబాటు కల్పించడానికి మార్గదర్శకాలు ఆలోచించాలని రైతులు కోరుతున్నారు

# శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రులు

*యాదగిరిగుట్ట, నవంబర్ 22 ప్రభాతవార్త*




యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గ్రామీణ సంక్షేమ శాఖ మంత్రి సీతక్క లు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాన్ని అందజేశారౌ ఆలయ ఈవో భాస్కరరావు ప్రసాదాలను అందజేశారు వారిని ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ ఎరుకలి సుధా హేమేందర్ గౌడ్, అధికారులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టానికి అధికార గ్రహణం

## చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నంలో ఉద్యోగస్తులు
## 2 సంవత్సరాలుగా కమీషన్ ఖాళీతో పట్టింపులేని పాలకులు..ప్రజలలో ప్రశ్నించే తత్వం సన్నగిల్లింది

*మునుగోడు,22నవంబర్,ప్రభాతవార్త:*

ప్రభుత్వ పాలనలో పారదర్శకతను ,జవాబుదారితనాన్ని పెంపొందించడంతోపాటు ప్రజలకు ప్రశ్నించే తత్వాన్ని నేర్పిన సమాచార హక్కు చట్టానికి అధికార గ్రహణం పట్టింది. సామాన్య ప్రజలకు సాధికారత కల్పించేందుకు పుట్టుకొచ్చిన చట్టాలలో సమాచార హక్కు చట్టం 2005 ఒకటి. దేశంలో ఎన్నో అవినీతి అక్రమాలను బట్టయలు చేసి నిద్రపోతున్న వ్యవస్థలను సక్రమమైన మార్గంతో నడిపించి మార్గదర్శిగా నిలిచింది.ప్రజా సంక్షేమ పథకాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులు ,వాటి అమలు తీరును ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంచడం




కోసం 2005 సంవత్సరంలో పాలక పక్షాలు ప్రభుత్వాలు ఉన్నత స్థాయి నుండి కింది స్థాయి అధికారుల వరకు పారదర్శక పాలన సాగించాలని ఉద్దేశంతో భారతదేశంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం కోసం ఎంతోమంది విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం కోసం ఎంతోమంది మేధావులు,పోరాటాలు చేసి ఉభయ సభలలో ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఈ సమాచార హక్కు చట్టాన్ని గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అధికారులు నీరుకార్చే ప్రయత్నం చేస్తున్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత టిఆర్ఎస్ ప్రభుత్వం అంతులేని నిర్లక్ష్యం ప్రదర్శించింది.2017సం.లో కమీషన్లో కావాల్సి నంతమంది కమీషనర్లను నియమి ంచకపోవడంతో ఇందుకు నిదర్శనం. ఏర్పాటైన కమీషన్లో కేసులు పరిష్కారం నత్తనడకగానే సాగింది.నాడు నియమించిన కమీషనర్లు కూడా 2013 ఫిబ్రవరి నాటికి పదవీ విర మణ చెందారు. ప్రస్తుతం 2 సం.లుగా కమీషన్ ఖాళీగా ఉండటంతో ప్రజ లకు అప్పీల్ దారులకు కావల్సి న సమాచారం అంద˘కుండా పోత˘ంది. అది ‚కా రికంగా స మాచారం అం దించడంలో మండ˘ల, జిల్లా అధికారులు నిర్లక్ష్య ధోరణి చ ూపుతున్నారు. ధం˘ఖాస్తుదారులు అధికారుల చుట్టూ తిరిగి తిరిగి అల సిపోయి ప్రజల్లో ప్రశ ్నించే తత్వం నశిం చిపోత ుంది.2005లో యుపిఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టాన్ని అంత:కరణ శుద్ధితో నడిపించడానికి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపైనే ప్రజలు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు, గంపెడు ఆశలు పెట్టుకొని ఉన్నారు.రాష్ట్ర కమీషన్లో ఖాళీగా ఉన్న కమీషనర్లను పూర్తిగా నియమించి చట్టానికి పూర్వ వైభవం తీసుకురావాలని స.హ.చట్టం కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కోరుతున్నారు.

### 4(1)బి అమలు ఊసే లేదు:

సహాచార హక్కు చట్టంలో సెక్షన్ 4(1)బి గుండెకాయలాంటిది.ఇందులో 17 రకాలైన అంశములు ఉంటాయి.ప్రతి ప్రభుత్వ కార్యాల యంలోని అధికారుల వివరాలు,వారి విధులు ,నిర్వర్తించవలసిన బాధ్యతలు,ఆ కార్యాలయానికి ప్రభుత్వాల ద్వారా వస్తున్న నిధులు,వాటి ఖర్చు అమలు తీరు,ఇలా మొదలగు విషయాలను ప్రభుత్వ యంత్రాంగమే స్వచ్ఛ ంధంగా ప్రజలకు అందుబాటులో ఉంచ ాలి.చట్టం ఏర్పాటు మొదలు నుంచి ఇప్పటివరకు పూర్తి సమాచారాన్ని అందిం చలేకపోయారు.అధికారిక వెబ్సైట్లో సమాచారం పొందుపర చడంలో పూర్తిగా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.




### సాక్షాత్తు జిల్లా కలెక్టరేట్‌లో అందని అధికారిక సమాచారం:

సామాన్య ప్రజలు సమాచారం కోసం ధరఖాస్తు చేసినవారికి అధికారిక సమాచారం అందని ద్రాక్షగా మారింది.ఫిర్యాదు చేసిన 30 రోజుల్లోపు సమాచారం అధికారికందగా ఇవ్వాల్సి ఉంది.వ్యక్తి స్వేచ్ఛకు సంబంధించిన సమాచారం అయితే 48 గంటల్లో అందించాలి.కానీ చట్టానికి విరుద్ధంగా గ్రామ,మండల స్థాయిలో ధరఖాస్తులకు కాలపరిమితి గడిచిన సమాచారం అందించడంలో అధికారులు విచ్చలవిడితనంతో విఫలమవ ుతున్నారు.మొదటి అప్పీల్ చేసినగానీ అధికారులు పట్టిపట్టనట్లుగానే వ్యవహిస్తూ ఉండటంతో ధరఖాస్తుదారులకు ఫలితం లేకుండా పోతుంది.సాక్షాత్తు నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ధరఖాస్తు చేసి నెలలు గడుస్తున్నా కనీసం పట్టింపే లేకుండా పోయింది.జిల్లా స్థాయిలో చట్టాన్ని పటిష్టంగా అమలు పరిచేనాధుడి దగ్గరే ధరఖాస్తులు మూలుగుతున్నాయని స.హ చట్టం కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి ధరఖాస్తుదారులకు అధికారిక సమాచారం అందించాలని కోరుతున్నారు.

# మున్సిపల్ ,పోలీస్ శాఖల మధ్య సమన్వయ లోపం

## -ప్రయాణికులకు ప్రాణసంకటం
## -పట్టణ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేదెవరు ?

*కోదాడ టౌన్, నవంబర్ 21,ప్రభాతవార్త :*

మున్సిపల్ ,పోలీస్ శాఖల మధ్య సమన్వయ లోపంతో కోదాడ పట్టణంలోని ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. కోదాడ పట్టణంను గ్రామపంచాయతీగా కొనసాగినప్పుడు నెలకొన్న పరిస్థితులు నేడు పట్టణంలో ట్రాఫిక్ సమస్య తీవ్రతకు కారణమైంది. నాడు కుగ్రామంగా ఉన్న




కాలంలో జాతీయ రహదారి 9 వెంట కొందరు దుకాణాలను ఏర్పాటు చేయడం జరిగింది. కాలానుగుణంగా పట్టణం విద్య వైద్య వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందడంతో పట్టణంలో ప్రజల రాకపోకలు పెరగడంతో ట్రాఫిక్ సమస్యలు నెలకొంటున్నాయి. నాడు పట్టణం మధ్య నుండి భారీ వాహనాలు సైతం రాకపోకలు సాగించాయి. అనంతరం జాతీయ రహదారి విస్తరణ భాగంగా కోదాడ పట్టణ శివారులో బైపాస్ రోడ్డును నిర్మించటం జరిగింది. అయినప్పటికీ పెరిగిన వాహనాల తో పాటు వివిధ అవసరాల నిమిత్తం నిత్యం పటానికి వచ్చే వారితో పట్టణంలో ట్రాఫిక్ రద్దీ కొనసాగుతుంది. పట్టణ ప్రధాన రహదారి ఇరువైపులా ఎలాంటి పార్కింగ్ సౌకర్యం లేకుండా దుకాణాలు నిర్మించడంతో వినియోగదారులు తమ వాహనాలను రోడ్డుపైనే నిలిపివేయడంతో పాదచర్ల సైతం ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది వీటికి తోడు పట్టణంలో ప్రధాన రహదారి వెంట తోపుడుబండ్లపై వివిధ రకాల వస్తువులను విక్రయించేందుకు చిరు వ్యాపారులు ప్రయత్నించడంతో పెరిగిన రద్దీతో ట్రాఫిక్ సమస్య మరింత జటిలంగా మారింది. వీటితో పాటు ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు సైతం ప్రధాన రహదారికి ఇరువైపులా నెలకొనగా బ్యాంకులకు వచ్చే ఖాతాదారులు తమ వాహనాలను రహదారుల వెంట నిలబడంతో రద్దీ కొనసాగుతుంది పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేందుకు 2010 ఏప్రిల్లో ప్రత్యేకంగా ట్రాఫిక్ స్టేషను ఏర్పాటు చేసినప్పటికీ పదిమంది ఎస్ఐలు మారిన పరిస్థితిలో మాత్రం ఎలాంటి మార్పులు కనిపించడం లేదు.రహదారుల వెంట ఆటోలలో పండ్లు కూరగాయల విక్రయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు కనీస చర్యలకు పాల్పడకపోవడం పై పలువురు ఆశ్చర్య వ్యక్తం చేస్తున్నారు. కేవలం డ్రంక్ అండ్ డ్రైవ్ త్రిబుల్ రైడింగ్ రాంగ్ పార్కింగ్ అంశాలపైనే దృష్టి సారిస్తూ ప్రధాన విధి అయిన ట్రాఫిక్ అంతరాయం నివారించడంలో ఎలాంటి ఆసక్తి చూపడం లేదని ప్రయాణికులు మండిపడుతున్నారు. కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ కొరకు రంగా థియేటర్ చౌరస్తా సాయిబాబా చౌరస్తా ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఖమ్మం క్రాస్ రోడ్ వద్ద సిబ్బందిని ఏర్పాటు చేసినప్పటికీ కేవలం వారు అలంకారప్రాయంగానే విధులు నిర్వహిస్తున్నారు. వీటికి తోడు నిబంధనలకు విరుద్ధంగా ఉదయం ఎనిమిది గంటల అనంతరం ఎలాంటి భారీ వాహనాలు పట్టణంలోకి ప్రవేశం లేనప్పటికీ దొడ్డి దారిన కొద్ది మంది వ్యాపారుల ప్రయోజనాల నిమిత్తం వాహనాలను అనుమతిస్తున్న వైనం నిత్యం కనిపిస్తుంది. ప్రధానంగా సూర్యాపేట రోడ్ లోని యూనియన్ బ్యాంకు వద్ద నిత్యం రద్దీగా ఉన్నప్పటికీ పక్కనే ఉన్న కొన్ని వాణిజ్య దుకాణదారుల దుకాణాల ముందు భారీ వాహనాలను బీడీ రోడ్డుపై నిలిపినప్పటికీ ట్రాఫిక్ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక ఆర్థిక సంబంధాలే కారణమని పలువులు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై "ప్రభాతవార్త" ట్రాఫిక్ పోలీసులను వివరణ అడగగా ట్రాఫిక్ అంతరాయానికి ఉన్న బండ్లను తీసివేసే విషయం తమ పరిధి కాదని అది మున్సిపాలిటీ వారిని పేర్కొంటుండగా ట్రాఫిక్ అంశాలపై తమకు సంబంధం లేదని మున్సిపల్ అధికారులు దాటవేత వేస్తున్నారు. దీంతో ఇరు శాఖ ల సమన్యాయ లోపంతో పట్టణ ప్రజలు నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పోలీసు శాఖ సమన్వయంతో ప్రధాన రహదారి వెంట ఉన్న తోపుడుబండ్లను తొలగించడం గాని సర్దుబాటు చేయడం గాని చేసి ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.